POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2
సంచిక 41
వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

12 అక్టోబర్ 2017, 21 మొహర్రం 1439 హి.ఖ, 12 ఇఖాహ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**ఇది విచిత్రమైన సంఘటన కాదా!, ఇందులోని రహస్యం ఎవరు అర్థం చేసుకోవడం లేదా?. వారి దృష్టిలో నేనే అసత్యుడిని, మోసగాడిని, దజ్జాల్ అయినప్పుడు మరి ముబాహిలా తరువాత వారే ఎందుకు మృతి చెందుచున్నారు?. నవూజ్ బిల్లాహ్ అల్లాహ్ తాలాతో కూడ పొరపాట్లు జరుగునా?. ఇలాంటి సత్పుర్షులను దేవుడు ఎందుకు శిక్షిస్తున్నాడు?. ఆ శిక్ష మరణ రూపంలో మరియు అవమాన కరముగా ఎందుకు అమలు చేయబడుతుంది?.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

71వ నిదర్శనము: సిర్రుల్ ఖిలాఫా పుస్తకములోని 62వ పేజిలో వ్రాసినాను. వ్యతిరేకులకు ప్లేగ్ వ్యాది సోకవలెనని నేను దుఆ చేశాను. అనగా ఎవరికి సన్మార్గమును పొందు అదృష్టము లేదో అట్టి వ్యతిరేకులకు సోకవలెనని దుఆ చేసినాను. మొత్తాని నేను దుఆ చేసిన చాలా కాలానికి ఈ ప్రాంతములో ప్లేగ్ వ్యాది ప్రభలినది. ఫలితముగా కొందరు కౄర స్వభావం గల వ్యతిరేకులు ఈ ప్రపంచము నుండి పరలోకంనకు వెళ్ళిపోయిరి. నేను ఈ విధముగా చేశాను.

ఓ అల్లాహ్! సన్మార్గామును, సత్కార్యాములను వ్యతిరేకించు వ్యక్తిని, అశాంతిని నెలకొల్పు వ్యక్తిని బంధించుము. అతనిని ప్లేగ్ వ్యాదికి గురి చేసి శిక్షించుము, అతనిని నాశనం చేయుము.

ఓ కరుణామయుడా! నా ఆవేదనను దూరం చేసి, నాకు బాధల నుండి మొక్షమును ప్రసాదించుము. నా శత్రువులను ముక్కలు ముక్కలుగా చేసి వారిని మట్టిలో కరిపించుము.

ఈ దేశంలో ప్లేగ్ వ్యాదికి చెందిన ఆనవాళ్ళు కూడ లభించని రోజులలో నేను భవిష్యవాణిని చేశాను. నమ్మకం లేనిచో ఒక్కసారి నా పుస్తకం సిర్రుల్ ఖిలాఫాలో చూడుము.

మరల నా మరొక పుస్తకం ఏజాజుల్ మసీహ్‌లో ఈ విధముగా భవిష్యవాణి గలదు.

హద్దు మీరి ప్రవర్తించె వారిపై, విచ్చల విడిగా పాపములు చేయు వారిపై మేము ఉగ్రరూపం దాల్చినప్పుడు వారిపై దేవుడు కూడ తన ఉగ్రరూపంను దాల్చును.

ప్రతి దౌర్జన్యుడి దౌర్జన్యం నశించు కాలం సమీపిస్తున్నది. తన పాపముల వలన నాశనం తనను తాను నశింప జేసుకున్న వ్యక్తియే పూర్తిగా నాశన మొందును.

అవమానించు వారికి ప్రతిఫలముగా అవమానం లభించనిచో చెడ్డ వారందిలో నేనే అందరి కన్న ఎక్కువ చెడ్డవాడిని అగుదును.

నిందించు వారికి ప్రతి ఫలముగా నిందలే దక్కునని అల్లాహ్ తాలా ముందే నిర్ణయించి ఉన్నాడు. కనుక ఆ నిందలే ప్లేగ్ వ్యాది రూపంలో వారిని నాశనం చేయును.

నాశనం చేయు భ్రష్టత్వం హద్దు మీరినప్పుడు వారిని నాశనం చేయుటకు ప్లేగ్ వ్యాది ప్రభలాలి అని నేను ఆశించాను.

దీని తరువాత మరల ఈ భవిష్యవాణి అవతరించినంది. **అయే బసా ఖానా యే దుష్మన్ కే తూ వీరాన్ కర్‌ది**. ఈ భవిష్యవాణిని అల్ హఖం మరియు బదర్ పత్రికలలో కూడ ప్రచురించాను. ఆ తరువాత శత్రువుల శత్రుత్వం తీవ్రమై అధికముగా కష్టపెట్టు చున్నప్పుడు దైవ సన్నిధిలో నా దుఆ ఆమోదించబడి భవిష్యవాణి ప్రకారం శిక్ష రూపంలో ప్లేగ్ వ్యాది మంటల వలే వ్యాపించి వారిని దహించి వేసింది. ఫలితముగా కొన్ని వేల మంది శత్రువులు నన్ను తిరస్కరించే వారు, నన్ను చెడు పేర్లతో పిలుచేవారు నాశన మైపోయారు. కాని ఇక్కడ తీవ్ర శత్రుత్వంను ప్రదర్శించిన కొందరిని గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. ఈ క్రమంలో అమృత్ సర్‌కు చెందిన రుసుల్ బాబా అందరి కన్న ముందు వరసలో ఉన్నారు. అతడు నాకు వ్యతిరేకముగా ఒక పుస్తకమును కూడ రచించడం జరిగింది. అందులో చాలా అసభ్య పదజాలంను ఉపయోగించడం జరిగింది. అతడు కేవలం తాత్కాలిక ఈ జీవన ప్రీతిలో అసత్యంను అంటకట్టుచు చివరికి దేవుని వాగ్దానం ప్రకారం ప్లేగ్ వ్యాదికి గురి అయ్యి తనువు చాలించెను. అతని తరువాత రెండవ స్థానంలో బటాలలో డిప్టి కమిష్నర్‌గా బాధ్యతలు చేపట్టుచున్న ముహమ్మద్ బక్ష్ ఉండెను. అతడు కష్టపెట్టుటలో, వ్యతిరేకించుటలో తన పూర్తి శక్తి సామర్థ్యములను ఖర్చు చేసెను. అతడు కూడ ప్లేగ్ వ్యాదికి గురి అయ్యి నాశనమై పోయెను.వారి తరువాత జమ్ము ప్రాంతానికి చెందిన చిరాఘ్ దీన్ అనే వ్యక్తి ముందుకు వచ్చెను. అతడు తనకు తాను సందేశహరుడినని ప్రకటించుకొని నాకు దజ్జాల్ అని నామకరణం చేసెను. అంతేగాకా తన స్వప్నంలో ఈసా వచ్చి తన చేతి కర్రను అతనికి బహుకరించినట్లుగా, ఆ చేతి కర్రతోనే దజ్జాల్ అని నామకరణం చేసిన నన్ను హతమార్చుదునని కూడ ప్రకటించుకొనెను. ప్రత్యేకించి అతనిని గూర్చి గల ఈ భవిష్యవాణి **దాఫిఉల్ బలా వ మియార్ అహలుల్ అసఫా**లో అతని జీవితంలోనే ప్రచురించడం జరిగింది. అలా చివరికి అతడు కూడ నా భవిష్యవాణి ప్రకారం ఏప్రిల్ 4, 1906వ సంవత్సరములో తన ఇద్దరు కుమారులతో కలసి ప్లేగ్ వ్యాదికి గురి అయ్యి మరణించెను. నన్ను అంతమొందించుటకు ఇవ్వబడిన ఆ ఈసా యొక్క చేతి కర్ర ఎక్కడికి పోయింది?.అతనిపై అవతరించిన **ఇన్ని లమినల్ ముర్సలీన్** అనే సువార్త వాణి ఎక్కడికి పోయినది?. విచారకరమైన విషయమేమనగా అధికులు తమ హృదయ శుద్ధి చేసుకోకుండానే మనస్సులో రేకెత్తే ఆలోచనలనే సువార్త వాణులను భ్రమపడ్డారు. అందుకే చివరికి వారు అవమానకరమైన, నీచమైన స్థితిలో మరణించిరి. వీరే కాకుండా మరి కొందరు కూడ కష్టాలను సృష్టించుటలో, బాధించుటలో ముందుండే వారు. పైగా వారు దేవుని భయంకరమైన శిక్షను గూర్చి ఏమాత్రం భయపడేవారు కాదు. రాత్రింభవళు అపహసించడం, హేళన చేయడం, దూషించడం వారి పనిగా పెట్టుకునే వారు. చివరికి వారందరు ప్లేగ్ వ్యాది వలన నాశనమైనారు. మున్షి మహబూబ్ ఆలం సాహేబ్ అహ్మది లాహోర్ నుండి ఇట్లు వ్రాసెను.

**(9వ పేజి రెండవ కాలంలో చదువుము)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:–

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం– పవిత్ర సతీమణులు

**హజ్రత్ ఖదీజ (ర.అ) సాక్ష్యము :–** హజ్రత్ ఖదీజ (ర.అ) రసూలె కరీం (స.అ.వ) తో సుమారు పదిహేను సం॥ ల దీర్ఘకాలపు జీవనము కొనసాగించిన తర్వాత మొదటి సువార్తవాణి సమయమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్ ప్రవర్తనను గూర్చి ఇట్లు సాక్ష్యమిచ్చిరి, " అల్లాహ్ తాలా మిమ్ములనెప్పుడు వృధా చేయదు, ఎందుకనగా మీరు సానుభూతి చూపింతురు, బంధుత్వమును కొనసాగించుదురు, (ఇతరుల) బరువులను మోయుదురు, కనుమరుగైన పుణ్యములను అమలు చేయుదురు, అతిథులను గౌరవింతురు, అవసరాలను తీర్చుదురు". **(బుఖారి కితాబ్)**

**సతీమణులపై ఏనాడు చేయి చేసుకొన లేదు :–** గృహ జీవనమును గూర్చి హజ్రత్ ఆయిషా (రజి) సాక్ష్యమిట్లు గలదు, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ జనుల కన్న దయార్ద్రహృదయము గలవారు, అందరికంటే దయాళువు, సాధారణ మానవులవలే నిరాడంబరముగా గృహములోనుండేవారు, ఏనాడు కోపగించక సదా చిరునవ్వుతో మెలిగేవారు, మరిట్లనిరి, వారు తమ జీవితములో ఏనాడు ఏ శ్రీమతిపై, ఏ సేవకునిపై గాని చేయి చేసుకొనలేదు, **(షమాఇలే తిర్మిజి)**

**గృహమునందు సహాయసహకారము లందించువారు :–**హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహములో నున్నంత వరకు ఇంటి వారికి సహాయసహకారము లందించేవారు, అజాన్ వినిన పిదప మస్జిద్‌నకు వెళ్ళేవారు, **(బుఖారి)**

**తమ పనులను స్వహస్తములతో చేసుకొనెడి వారు :–**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునందు ఏమేమి చేసేవారని ఒకరు హజ్రత్ ఆయిషా (రజి) ను అడిగినప్పుడు వారిట్లు తెలిపిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహజీవనములో సాదారణ మానవులలో ఒకరిగా నుండేవారు, చిరిగిన దుస్తులను స్వయముగా కుట్టుకొనువారు, స్వయముగా మేక పాలు పితుకువారు, తమ పనులన్నియు స్వయముగా చేసుకొనెడి వారు. (మస్నద్ అహ్మద్) మరిట్లనిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ దుస్తులను స్వయముగా శుభ్రపరుచుకొనువారు, పాదరక్షలను కుట్టుకొనేవారు, బొక్కెన మొ॥ వాటిని స్వయముగా సవరించుకొనువారు (మస్నద్ అహ్మద్) రాత్రి ఆలస్యముగా ఇంటికి వచ్చినచో ఎవరికి శ్రమ కలిగించక స్వయముగా భోజనం చేసేవారు, పాలు త్రాగేవారు, **(ముస్లిం కితాబ్)**

**సతీమణులను సంతోశ పెట్టుట:–** హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి, ఒక ప్రయాణములో వారు(రజి) ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తో నుండిరి, ప్రయాణమునందు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి) తో పరుగు పందెమాడెను, ఆ పందెములో హజ్రత్ ఆయిషా (రజి) ముందుండిరి, కాని మరోసారి వారు (రజి) బరువు పెరిగినప్పుడు పరుగు పందెమాడిరి, అప్పుడు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుండిరి, హుజూర్ (స.అ.వ) ఓ ఆయిషా ! గత పందెపు ప్రతీకారమిది అనిరి, **(అబూ దావూద్)**

**సతీమణుల పట్ల ప్రేమను కనబర్చుట:–** హదీసులో ఇట్లు గలదు, ఒక నల్లజాతి స్త్రీ ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధమునుండి క్షేమముగా తిరిగి వచ్చినచో నేను హుజూర్ (స.అ.వ) ముందు డోలు కొట్టుచు పాడెదనని విన్నవించుకొనెను, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం (యుద్ధము నుండి క్షేమముగా తిరిగి వచ్చిన పిదప) నుండి ఆమె అనుమతి పొంది పాడుట మొదలు పెట్టెను, ఆ సమయమయలో హజ్రత్ ఆయిషా (రజి) ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజముపై తలను ఉంచి ఆ సన్నివేశమును తిలకించుచుండిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి) తో ఈ సన్నివేశముతో సంతృప్తి చెందితివా అని అడగగా లేదు అని ప్రతిసారి సమాధానమిచ్చిరి, కేవలం ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపై కనబర్చే ప్రేమను తెలుసుకొనుట కొరకే ప్రతీసారి నిరాకరించుచుంటిననిరి. **(తిర్మిజీ కితాబ్)**

**కథలు వినిపించుట:–** ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సతీమణులకు కథలు కూడ వినిపించేవారు, ఒకమారు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భర్తల లోపాలను ఒకరితోనొకరు చెప్పుకొనిన పదముగ్గురు స్త్రీల కథ వినిపించెను, కథలో ఎల్లప్పుడు భర్తను పొగుడుకునె ఉమ్మె జర్అ అనబడే స్త్రీ కి కథ ప్రకారం ఆమె బర్త అబు జర్అ విడాకులిచ్చి మరో వివాహం చేసుకొనిన కథను హజ్రత్ ఆయిషా (రజి) కు వినిపించిరి. ఆయిషా (రజి) మరియు నా ఉదాహరణ అబు జర్అ మరియు ఉమ్మె జర్అ లాంటిదనిరి, అదియుగాక నీవు నాఉమ్మె జర్అ నేను నీ అబు జర్అ నని ఆయిషా (రజి)తో అనిరి, కాని వ్యత్యాసమేమనగాఉమ్మెజర్అ కు అబు జర్అ విడాకులిచ్చెను, కాని నేను నీకు విడాకుల్వివను. **(బుఖారి కితాబున్నికాహ్)**

**యుద్ధ నైపుణ్య ప్రధర్శన:–** ఒక పండుగ సంధర్భమున హబ్శ వాసులు మస్జిదె నబ్వీ విశాల ప్రాంగణంలో యుద్ధ చాతుర్యములను ప్రదర్శించుచుండిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి) కోరిక మేరకు తమ వెనుక నిలబెట్టి వాటిని తిలకించుటకు అవకాశం కల్పించిరి, హజ్రత్ ఆయిషా (రజి) కథనం ప్రకారం ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బుజముపై తమ తలను పెట్టి ప్రదర్శన చూసిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను అలసిపోవునంత వరకు నా బరువును మోయుచుండిరి, ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక చాలా ? అనిరి. **(బుఖారి కితాబ్)**

**క్షమాగుణము:–** ఒక సారి హజ్రత్ ఆయిషా(రజి) ఇంట్లో ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తో వాడిగా, వేడిగా మాట్లాడుచుండిరి, పైనుండి వారి తండ్రి హజ్రత్ అబుబకర్ (రజి) వచ్చిరి, ఈ పరిస్థితిని చూచి వారు సహించక అల్లాహ్ ప్రవక్తతో ఈ విధముగా మాట్లాడుదువా ? అని తన కుమార్తెను కొట్టడానికి ఉపక్రమించెను, ఇది చూసి ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రి కూతుళ్ళ మద్య వచ్చి హజ్రత్ అబుబకర్ (రజి) ఇచ్చు శిక్ష నుండి హజ్రత్ ఆయిషా (రజి) ను రక్షించుకొనిరి, హజ్రత్ అబుబకర్ (రజి) వెళ్ళిపోయిన తర్వాత హజ్రత్ ఆయిషా (రజి) తో ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈరోజు నిన్ను నీతండ్రితో మేమెట్లు రక్షించితిమో చూచితివా ? అనిరి, కొన్ని రోజుల తర్వాత హజ్రత్ అబుబకర్ (రజి) మరల వచ్చినప్పుడు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఆయిషా (రజి) సంతోషముగా మాట్లాడుచుండిరి, అప్పుడు అబుబకర్ (రజి) మీరు తమ పోట్లాటలో నన్ను చేర్చినట్లు సంతోషముగా చేర్చుకొనుమనిరి. **(అబు దావూద్)**

**పురుషుల వ్యవహారములలో స్త్రీల జోక్యము:–**హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శ్రీమతి హజ్రత్ హఫ్స బిన్తె ఉమర్ (రజి) కొంత వరకు వాడి వేడి స్వభావము కలిగి యుండిరి, ఒకసారి హజ్రత్ ఉమర్ (రజి) శ్రీమతి వారికి ఏదో సలహా ఇవ్వడానికి ప్రయత్నించెను, వారు పురుషుల వ్యవహారములో స్త్రీల జోక్యమునకు అర్ధమేమి ? అని కోపగించుకొనిరి, వారి(రజి) శ్రీమతి ఇట్లనిరి, నీ కుమార్తె హఫ్స అయితే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తో మాటలే గాక ఎదురించును, కొన్ని సమయాలలో రోజంతా వారితో రసూలుల్లాహ్ (స.అ.వ) అసంతృప్తిగా నుందురు, హజ్రత్ ఉమర్ (రజి) వెంటనే తన కుమార్తె ఇంటికి వెళ్ళి నీవు రసూలుల్లాహ్ (స.అ.వ) తో పోట్లాడడం వలన రోజంతా వారు అసంతృప్తితో నుందురా ? అని అడిగినప్పుడు హజ్రత్ హఫ్స (రజి) కొన్ని సార్లు ఇట్లగునని సమాదానమిచ్చిరి, అందుకు వారు ఆయిషా (రజి) అనుకరణలో ఏదో ఒకనాడు కష్టపడెదవని బోధించిరి, హజ్రత్ ఉమర్ (రజి) బందువైన హుజూర్ (స.అ.వ) మరో శ్రీమతి ఉమ్మె సల్మ (రజి) ను కూడ ఉపదేశించుకుంటుపోయిరి, వారిట్లనిరి ఓ ఉమర్ ! నీవు రసూలుల్లాహ్ (స.అ.వ) గృహ విశయములలో కూడ జోక్యము కలిగించుకొందువా ? దీని కొరకు రసూలుల్లాహ్ (స.అ.వ) చాలరా ? నేను మౌనం వహించి తిరిగి వచ్చితినని హజ్రత్ ఉమర్ (రజి) అనిరి. ఈ వృత్తాంతమును ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు వినిపించి నప్పుడు వారు (స.అ.వ) సంతుష్టులైరి. **(బుఖారి)**

☆☆☆☆☆

# జుమా ప్రసంగము

ప్రపంచములోని అనేక దేశాల జమాఅత్‌లు తమ మజ్లిసె శూరాలో, మన దేశములోని అన్ని శ్రేణుల వారి వరకు ఇస్లాం నిజమైన సందేశమును అందించుటకు మరియు ప్రచార కార్యక్రమమును కొనసాగించుటకు మనము ఏ విధముగా పనిని విస్తరించగలము లేదా దానిని మెరుగైన పునాదులపై ఎలా నిర్మించగలము అనే ప్రతి పాదనను చేర్చి, దానిపై చాలా భాగా చర్చలు జరుపుదురు. అంతేగాకా అందుకు తగినట్లుగా తమ ప్రణాళికను కూడ రూపొందించెదరు. జమాఅత్ అమ్మదియ్య ఇంగ్లాండ్ కూడ ఈ సంవత్సరము తమ మజ్లిసె శూరా ప్రణాళికలో ఈ ప్రతిపాదనను చేర్చింది. దానిపై మజ్లిసె శూరా సభ్యులు ఎంతో భాగా చర్చలు జరిపిరి. వారు చర్చించుకున్న తరువాత ఒక ప్రణాళికను రూపొందించి ఆమోదం కోసం నా వద్దకు పంపడం జరిగింది.

కావున ప్రచార కార్యక్రమమును సక్రమముగా కొనసాగించుటకు, దానిని విస్తరించుటకు ఇంగ్లాండ్‌కు చెందిన మజ్లిసె శూరా చర్చించిన ప్రతిపాదనను, తీర్మాణించ బడినప్పుడు, లేదా ప్రపంచములో గల ఏ దేశములోనైనా ఈ అంశంపై ఏకాభిప్రాయము ఏర్పడినప్పుడు, వర్తమాన ఖలీఫా ఆ ప్రతి పాదనను ఆమోదించిన తరువాత ఆచరింప జేయుటకు ప్రతి జమాఅత్‌కు పంపించబడును. మజ్లిసె శూరాలోని ప్రతి సభ్యుడు, ప్రతి దశలోని పదవిదారులు సాధ్యమైనంత వరకు కృషి చేయవలెను.

వివేకమునకు ఒక అర్థము విద్య. ప్రచారము చేయుటకు విద్య కూడ యుండవలెను. మాకు విద్య లేనందున మేము ప్రచారము చేయలేమని కొందరంటారు. నేటి కాలములో ఈ సాకు అర్థరహితం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు ఎటువంటి నిదర్శనములు అందించినారనగా జమాఅత్ లిటరేచర్‌లో అవి అందుబాటులో గలవు. కొద్దిపాటిగా ప్రయత్నించినా ఒక దృఢమైన విద్యా శక్తి లభించును. ప్రశ్నోత్తరాల రూపంలో కూడ ఆడియో విడియో సౌలభ్యం గలదు. ఇవియే గాకా వెబ్‌సైట్‌లు కూడ గలవు. ప్రచారం చేయుచున్న సమయంలో అధికులు మా వద్ద చర్చించుటకు సమయం లేదని సమాధానం ఇస్తుంటారు.

వివేకము, మంచి ఉపదేశము, గట్టి నిదర్శనముతో ప్రచారము చేయవలెనని అల్లాహ్ తఆలా ఆదేశించెను. కనుక దీని ప్రకారము మనము అమలు చేయవలెను. స్థిరమైన పద్ధతిలో ఈ పనిని చేయుట మన కర్తవ్యము. దీని ఫలితములను నేను సృష్టింతునని అల్లాహ్ తఆలా తెలిపెను. ఎవరు మార్గభ్రష్టులగుదురో, ఎవరు సన్మార్గములో పయనింతురో అను విషయములు అల్లాహ్ తఆలాకే తెలుసు. మీరు బలవంతముగా ఎవరికి మార్గదర్శనము అందించలేరని కూడ మరో చోట తెలిపెను. కాని ప్రచారము చేయుట, సందేశ మందించుట, సత్య సందేశమందించుట మీ కర్తవ్యము. ఇస్లాం విశిష్టతలు, సుందరమైన బోధనలను ఇతరులకు తెలుపుచుండుము.

ప్రచారము కొరకు కూడ తమ స్థితులలో కూడ పవిత్ర మార్పులు చేసుకొనుట అనివార్యము. ఒక నిజమైన ముస్లిం వలె మారినప్పుడు ఇతరులకు తప్పక ఆకర్షణ కలుగును. ఆయా ఉదాహరణను చూచి ప్రజలు దృష్టి సారింతురు. ఈ విధముగా ప్రచారము చేయకముందే ప్రచారమునకు మార్గములు తెరుచుకోవడం మొదలగును. దీని ప్రకారము ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! **(ఆమీన్)**

**సయ్యిదానా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 సెప్టెంబర్ 2017 (08 తబూఖ్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

**అనువాదము:** వివేకముతో, మంచి ఉపదేశముతో తమ ప్రభువు వైపు ఆహ్వానించుము. వారితో ఉత్తమోత్తమ నిదర్శనములతో చర్చ జరుపుము.అతని మార్గము నుండి తప్పి పోయిన వానిని నిశ్చయముగా నీ ప్రభువే అందరికంటే ఎక్కువ ఎరుగును. మార్గదర్శనము పొందిన వారిని కూడ అతడు అందరికంటే ఎక్కువ ఎరుగును.

**(అన్నహల్ :126)**

ప్రపంచములోని అనేక దేశాల జమాఅత్‌లు తమ మజ్లిసె శూరాలో, మన దేశములోని అన్ని శ్రేణుల వారి వరకు ఇస్లాం నిజమైన సందేశమును అందించుటకు మరియు ప్రచార కార్యక్రమమును కొనసాగించుటకు మనము ఏ విధముగా పనిని విస్తరించగలము లేదా దానిని మెరుగైన పునాదులపై ఎలా నిర్మించగలము అనే ప్రతి పాదనను చేర్చి, దానిపై చాలా భాగా చర్చలు జరుపుదురు. అంతేగాకా అందుకు తగినట్లుగా తమ ప్రణాళికను కూడ రూపొందించెదరు. జమాఅత్ అమ్మదియ్య ఇంగ్లాండ్ కూడ ఈ సంవత్సరము తమ మజ్లిసె శూరా ప్రణాళికలో ఈ ప్రతిపాదనను చేర్చింది. దానిపై మజ్లిసె శూరా సభ్యులు ఎంతో భాగా చర్చలు జరిపిరి. వారు చర్చించుకున్న తరువాత ఒక ప్రణాళికను రూపొందించి ఆమోదం కోసం నా వద్దకు పంపడం జరిగింది. కాని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అది ప్రచారమునకు సంబంధించిన ప్రణాళిక అయినను లేదా మరో కార్యమునకు సంబంధించిన ప్రణాళిక అయినను, మజ్లిసె శూరా ఒక విషయంపై ప్రణాళిక రచించినప్పుడు సభ్యుల నుండి అనేక సూచనలు, సలహాలు వచ్చును. ఆ తరువాత సభ్యులందరు వాటిపై ఒక అభిప్రాయమునకు వచ్చెదరు. లేదా అధిక సభ్యుల అభిప్రాయమును ఒక కార్యాచరణగా నిర్ధారించెదరు. దానిని ఆచరించుటకు ఒక కార్యక్రమమును ప్రతిపాదించి, దాని ఆమోదము కొరకు వర్తమాన ఖలీఫాకు పంపుదురు. ఆ ప్రణాళిక ఆమోదించబడిన తరువాత తమ సామార్థ్యము లన్నింటిని కూడ కట్టుకొని, శక్తి వంచన లేకుండా దానిని ఆచరించుట మజ్లిసె శూరా సభ్యుల కర్తవ్యము. ఇతర శాఖలకు చెందిన పదవిదారుల బాధ్యత కూడ.

కావున ప్రచార కార్యక్రమమును సక్రమముగా కొనసాగించుటకు, దానిని విస్తరించుటకు ఇంగ్లాండ్‌కు చెందిన మజ్లిసె శూరా చర్చించిన ప్రతిపాదనను, తీర్మాణించ బడినప్పుడు, లేదా ప్రపంచములో గల ఏ దేశములోనైనా ఈ అంశంపై ఏకాభిప్రాయము ఏర్పడినప్పుడు, వర్తమాన ఖలీఫా ఆ ప్రతి పాదనను ఆమోదించిన తరువాత ఆచరింప జేయుటకు ప్రతి జమాఅత్‌కు పంపించబడును. మజ్లిసె శూరాలోని ప్రతి సభ్యుడు, ప్రతి దశలోని పదవిదారులు సాధ్యమైనంత వరకు కృషి చేయవలెను. ఈ ప్రతి

పాదన ప్రచారమునకు చెందినందున ప్రచార కార్యదర్శి మాత్రమే పని చేయుటకు లేదా ఇందుకు బాధ్యుడని లేదా మరే ఇతర శాఖకు చెందిన వ్యక్తికి సంబంధించిన ప్రతిపాదన అయినచో దానికి సంబంధించిన కార్యదర్శి బాధ్యుడని భావించకూడదు. వాస్తవానికి సంబంధిత కార్యదర్శులే బాధ్యులు. కాని ప్రత్యేకంగా ప్రచారము, సంస్కరణ ఎటువంటి శాఖలనగా ఇందులో జమాఅత్‌లోని ప్రతి పదవిదారుడు, ప్రతి శాఖ పదవిదారుడు తన ఉదాహరణను తప్పక చూపవలసి యుండును.

నేనిప్పుడు ప్రచారము గురించి మాట్లాడదలచినాను. అందుకే తమ ప్రచార కార్యదర్శులతో ఈ ప్రతిపాదనను తమ జమాఅతులలో ఆచరింపజేయుటకు సంపూర్ణ సహాయ సహకారము అందించవలెనని దీని గురించి ప్రతి పదవి దారునికి సూచించదలచితిని. స్వయముగా దానిలో భాగమై జమాఅత్ సభ్యుల కొరకు ఆదర్శముగా నిలువలెను. ఏ పదవిదారుడైనా ఏదో ఒక రకంగా ప్రచారములో పాల్గొనవచ్చును. పదవిదారులు పాల్గొన్నప్పుడు జమాఅత్ సభ్యులకు ఆదర్శముగా నిలిచెదరు. ప్రత్యేకంగా చెప్పకున్నను చాలా మంది అహ్మదీయులు ఈ ఉదాహరణలను చూచి ఈ ప్రణాళికలను పూర్తి చేయుటకు ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును అందించుటకు ప్రయత్నింతురు. కొందరు కార్యదర్శులకు తమ శాఖకు చెందిన పనిభారం యుండదు. కనుక వారు అధిక సమయము కేటాయించగలరు. అందుకు కేవలం ఉద్దేశము, సంకల్పము మాత్రమే అవసరముండును. ప్రచారము గురించి ఏ కార్యక్రమము రూపొందించినా దానిని స్థానిక జమాఅత్ కార్యదర్శి వరకు చేర్చుట జాతీయ ప్రచార కార్యదర్శి బాధ్యత. నిర్వహణ వ్యవస్థలో జోక్యం చేసుకోకుండా ప్రచారమునకు చెందిన ప్రణాళికను మాత్రమే సంబంధిత సభ్యులవరకు తప్పక చేర్చవలెను.

కాని అన్నిటికంటే ముఖ్యమైనదేమనగా నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ తఆలా మనకు సూచించిన విషయమును అర్థము చేసుకోవలెను. దాని ప్రకారము ప్రతి ప్రచార కార్యదర్శి నడుచుకోవలెను, ప్రతి పదవిదారుడు నడుచుకోవలెను, ప్రత్యేక ప్రచారకులు నడుచుకోవలెను. నేను ప్రత్యేకించి ప్రచారకులను గూర్చి ఎందుకు ప్రస్తావిస్తున్నానగా ఇతర జమాఅత్ సభ్యుల కన్న అధిక సమయమును మేము ప్రచారం కోసం కేటాయించెదమని స్వయముగా వారే తమను తాము ఈ కార్యమునకై సమర్పించుకొనిరి. కావున ఒకవేళ వారు సమయాన్ని కేటాయించినను, వారికి విజ్ఞానం ఉన్నను వారు అల్లాహ్ సూచనప్రాయం నడుచుకొననిచో వారి ప్రయత్నంలో శుభములు కలుగవు. పైగా ఉత్తమ ఫలితములను కూడ సాధించలేరు.

అల్లాహ్ తఆలా ఆ సూక్తిలో సూచించిన విషయాలలో మొదటిది వివేకము. అనంతరం మంచి ఉపదేశము. చర్చలో ఉత్తమోత్తమ నిదర్శనమును ప్రవేశపెట్టవలెను. నేడు నామమాత్రపు ఉలమాలు, ఉగ్రవాద సంస్థలు, సమితులు తమ పిచ్చితనము, వివేకరహితము, బుద్ధిహీనత వలన నిదర్శన రహిత విషయాలతో ఇస్లాంను అపనిందకు గురిచేసిరి. తద్వారా ఇస్లాం ఒక నిదర్శన రహిత ధర్మమని, అవివేకుల, బుద్ధిహీనుల మతమని, తీవ్రవాదమే దీని బోధన అని ముస్లిమేతరులు భావిస్తున్నారు. నవూజుబిల్లాహ్. ఇటువంటి పరిస్థితులలో అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు ప్రచారము చేయుట, ప్రచార సంబంధములు ఏర్పాటు చేసుకొనుట ప్రతి అహ్మదీయుని ఒక ముఖ్యమైన బాధ్యత. ఈ ప్రాముఖ్యతను ముందుగా అన్ని శాఖలకు చెందిన పదవి దారులు అర్థం చేసుకోవాలి. గత ఒకటి రెండు సంవత్సరాలలో తీవ్రవాద సంస్థలు మరియు నామ మాత్రపు ఉలమాలు వారి నడవడిక ద్వారా ఇస్లాంను ఎంతగా అపనిందకు గురి చేశారనగా, సామాజిక మాధ్యమాలు కూడ ఈ విషయాలను ఎంతగా రెచ్చగొట్టాయనగా కొన్ని రోజుల క్రితం నిర్వహించిన ఒక సర్వే ప్రకారం ఇస్లాం తీవ్రవాద సంస్థ అని, ముసల్మానులు వ్యతిరేకించదగిన వ్యక్తులని అనేకులు సమాధానం ఇచ్చిరి. అంతేగాకా మా దేశములో ముస్లింలు నివసించడం మాకు ఇష్టం లేదని, వారి వలన దేశానికి నష్టము వాటిల్లునని కూడ పేర్కొనిరి. వాస్తవానికి కొన్ని సంవత్సరాలకు పూర్వం వెలువడిన సర్వే ఫలితాలు ఇందకు పూర్తి భిన్నముగా ఉన్నాయి. అప్పుడు అనేకులు ముసల్మానులను మంచి వారిగా భావించేవారు. ఇటువంటి పరిస్థితులలో అల్లాహ్ తఆలా తెలిపిన పద్ధతి ప్రకారము మనమెంత శ్రమపడుచు ప్రచారము చేయవలెనో మనము ఆలోచించవచ్చును.

వివేకముతో ప్రచారము చేయవలెనని అల్లాహ్ తఆలా అన్నిటికంటే ముందు సూచించెను. ఈ వివేకము ఏమిటి ? వివేకమునకు చాలా విశాలమైన అర్థమున్నది. సఫలమగు ప్రచారము కొరకు వీటిని మనము తెలుసుకొని, తమ ప్రచారములో ఈ విషయములను పాటించుట అనివార్యము.

వివేకమునకు ఒక అర్థము విద్య. ప్రచారము చేయుటకు విద్య కూడ యుండవలెను. మాకు విద్య లేనందున మేము ప్రచారము చేయలేమని కొందరంటారు. నేటి కాలములో ఈ సాకు అర్థరహితం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు ఎటువంటి నిదర్శనములు అందించినారనగా జమాఅత్ లిటరేచర్‌లో అవి అందుబాటులో గలవు. కొద్దిపాటిగా ప్రయత్నించినా ఒక దృఢమైన విద్యా శక్తి లభించును. ప్రశ్నోత్తరాల రూపంలో కూడ ఆడియో విడియో సౌలభ్యం గలదు. ఇవియే గాకా వెబ్‌సైట్‌లు కూడ గలవు. ప్రచారం చేయుచున్న సమయంలో అధికులు మా వద్ద చర్చించుటకు సమయం లేదని సమాధానం ఇస్తుంటారు. అలాంటి వారికి కర పత్రములు కూడ ఇవ్వవచ్చును. వెబ్‌సైట్‌కు చెందిన చిరునామను వారికి ఇచ్చినచో ఆసక్తి ఉన్నవారు, సమారు చాలా మంది ఆసక్తి చూపెదరు, వారికి సమయం దొరికినప్పుడు ఆ వెబ్‌సైట్‌లను చూసి అనేక విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నించెదరు. అనేకులు ఈ విధముగానే జమాఅత్‌ను గూర్చి అనేక విషయాలు తెలుసుకున్నామని నాకు తెలుపెవారు. కావున ముందుగా తమ విద్యను పెంచుకోవలసిన అవసరము గలదు. ఫలితముగా ఎవరికైతే వారు సందేశమును అందింజేయాలనుకున్నారో వారికి వారి ఆలోచనలకు అనుగుణముగా ఉదాహరణలతో అందించ వచ్చును. రెండవది నేడు మన లిటరేచర్‌లో, వెబ్ సైట్‌లో ఎక్కడ ఈ విద్యాపరమైన సమాధానము, సమాచారము గలదో తెలిసియుండవలెను. తదనంతరం వివిధ మతములకు సంబంధించిన వారికి, అల్లాహ్ తఆలా ఉనికిని నిరాకరించేవారికి వారి ఆలోచన మేరకు వారి అభిప్రాయముల ప్రకారము, వారి నిదర్శనములకు అనుగుణంగా మనము కూడ నిదర్శనములు ఇవ్వవలెను.

వివేకమునకు మరొక అర్థం గట్టి, ఖచ్చితమైన పరిజ్ఞానం. ఆమోదించదగిన, స్పష్టమైన నిదర్శనమును గూర్చి తెలుప వలెను. అంతేగాని ఒక నిదర్శనమును నిరూపించుటకు మనము మరి కొన్ని నిదర్శనములు ఇవ్వవలసిన అవసరము ఏర్పడకూడదు. సుదీర్ఘ చర్చలు జరిపే బదులు విమర్శలను పరిశీలించి వాటిని స్పష్టమైన నిదర్శనముతో ఖండించుటకు ప్రయత్నించవలెను. తమ తమ పరిస్థితులను బట్టి ఇటువంటి విమర్శలు, వాటిని ఖండించుటకు అవసరమున్న నిదర్శనములను ఒక చోట సమకూర్చి జమాఅత్‌లకు అందించుట ప్రచార శాఖ కర్తవ్యము. తద్వారా విమర్శలను ఖండించుటకు విద్యాపరంగా గట్టి, స్పష్టమైన నిదర్శనములు అధిక ప్రజలకు అందుబాటులో యుండవచ్చును.

వివేకమునకు మరోక అర్థము న్యాయం. చర్చించు సమయంలో తిరిగి మనపైనే పడే విమర్శలను ఇతరులపై విమర్శించరాదు. అల్లాహ్ తఆలా కృపానుసారము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శిక్షణ వలన మరియు ఖలీఫాల లెటరెచర్స్ వలన జమాఅత్‌నకు సాధారణంగా ఇటువంటి పరిస్థితి ఎదురు కాదు. కాని ఇతర సాధారణ ముస్లిములు లేదా ఇతర మతాలకు చెందిన ప్రజలలో ఈ విషయము ఎదురగును. మనకు వ్యతిరేకులైన ముస్లిములు ఇతర ప్రవక్తలపైనా పడే విమర్శనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపైన కూడ సంధిస్తుంటారు. ఎందరో పేరుగాంచిన వ్యక్తులు, తమను తాము విద్యావంతులుగా భావించుకొను వారు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ఎలాంటి విమర్శనలు చేయుదురనగానా విమర్శనలు ఇతర ప్రవక్తలపై కూడ పడును. కావున ఈ కోణములో కూడ ఇటువంటి విమర్శలు, సమాధానములను సమకూర్చి జమాఅత్‌లకు అందుబాటులో యుంచుట ప్రచార శాఖ కర్తవ్యము. ఇలాంటి విమర్శనలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో కూడ చేయడం జరిగింది. అవి ఇతర ప్రవక్తలను కూడ తమ పరిధిలోకి తీసుకొనును. విమర్శనలు చేయు వారి ధర్మముపై కూడ పడును. ఆ కాలం నుండే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి విమర్శనలను వారి ధర్మముపైనే త్రిప్పి కొట్టిరి. వారి లెటరెచర్ ద్వారా లేదా వారి ధార్మిక గ్రంథాల ద్వారనే ముస్లిమేతరులకు, ముస్లింలకు వారు చేయుచున్నవి విమర్శనలు కావని నిరూపించిరి. ఈ విమర్శనలను ముస్లిమేతరులు ఇస్లాంపైనే చేసినవని కూడ స్పష్టముగా తెల్పి చెప్పిరి.

నేను ముందుగా తెల్పినట్లుగా ప్రచార శాఖ వారు చిన్న చిన్న కర పత్రాల రూపంలో ఇలాంటి విమర్శనలకు సమాధానములను సిద్ధం చేసి జమాఅత్‌లకు అందించవలెను. అధికాధిముగా ప్రజలను ఈ పనిలో నిమగ్నము చేయదలచినచో ప్రచార శాఖ ఈ పనిని చేయవలెను, ఇందుకు ఖర్చు కూడ చేయవలెను.

ఇదే విధముగా వివేకము అనగా సహనము, మృదుత్వము. కావున ప్రచారములో సహనము, వివేకముతో మెలగవలసిన అవసరం చాలా వరకు ఉండును. కోపముతో, తొందరపాటుతో మాట్లాడినచో ఇతరులపై ప్రతికూల ప్రభావము పడును. ఆధారము లేనందు వల్లనే కోపముతో సమాధాన మిచ్చుచున్నారని వారు భావింతురు. కోపము ప్రదర్శించిన వారితో కూడ సహనముతో మాట్లాడవలెను. నామ మాత్రపు ఉలమాల ఆవేశపూరిత ధోరణి, తీవ్రవాద సంస్థల కార్యకలాపాలే విమర్శకులకు ఇస్లాం బోధనలపై విమర్శలను చేయు అవకాశంను కల్పించాయి. అలా కాకుండా మృదు స్వభావంతో సమాధానం ఇచ్చినచో చాలా వరకు విమర్శనలు అక్కడికక్కడే అంతరించు పోవును.

వివేకమునకు మరోక అర్థము ప్రవక్తృత్వం. దీని ప్రకారము చర్చించుట, ఆధారములను చూపించుటనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన పవిత్ర ఖుర్ఆన్, దాని నిదర్శనములు, దాని బోధన ప్రకారము ప్రచారము చేయవలెను. ఇస్లాంపై విమర్శనలు చేయువారితో, విమర్శనలు చేయువారితో ప్రభావితులైన వారికి పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా మాట్లాడినచో వారిపై మంచి ప్రభావము పడినట్లుగా నేను గమనించితిని.

దీని మరొక అర్థము మూర్ఖత్వము నుండి నిలువరించుట. ఇతరులకు సులభముగా అర్థమయ్యే విధముగా అనగా అతని మూర్ఖత్వమును దూరము చేయు విధముగా మాట్లాడవలెను. "ప్రజల ఆలోచన, తెలివి తేటలను బట్టి మాట్లాడవలెనని" కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

(కన్‌జీలే ఆమాల్, సంపుటి 10, కితాబుల్ ఇల్మ్, మిన్ కిసముల్ అక్వాలి, పుట 105, హదీస్ 29468)

దీని మరొక అర్థం వాస్తవముగా, సమయాను కూలంగా మాట్లాడడం. ఎల్లప్పుడు సత్యముతో కూడిన సంఘటనల ఆధారముగా మాట్లాడవలెను. ఇతరులను ప్రభావితం చేయుటకు వాస్తవ సంఘటనలను విడిచి మాట్లాడకూడదు. వాస్తవ సంఘటనలకు వ్యతిరేకమైన విషయములు వారిపై తప్పుడు ప్రభావమును వేయును. ఎందుకనగా ఏదో ఒక రోజు అసలు విషయము తెలిసి పోవును. అందుకే ఎల్లప్పుడు నిజమైన, వాస్తవ సంఘటనల ఆధారముగా మాట్లాడవలెను.

సందర్భానుసారము, సమయోచితంగా మాట్లాడుటను కూడ వివేకమందురు. ఒక నిదర్శనముతో ఎదుటి వ్యక్తి ఆగ్రహమునకు గురై, కోపగించుకొని, ప్రచార చర్చ బదులు వివాదము, కలహము ఏర్పడి, అంతరము పెరిగే అవకాశమున్నచో ఆ ఆధారమును ప్రవేశ పెట్టకూడదు. అట్టి ఆధారముల నుండి దూరముండ వలెను. అలాంటి సమయంలో సందర్భానుసారము, ఇతరుల స్వభావము ప్రకారము, అంతరమును పెంచే బదులు దగ్గరికి చేసే విధముగా ఉండే ఆధారాలనే ప్రవేశపెట్టవలెను. కొందరు కొన్ని సమావేశాలలో ఎన్నో మంచి విషయాలను ప్రస్తావిస్తు ఉంటారు. ఫలితముగా వాటిని విన్నవారిలో అనేకులు వాటికి ప్రభావితు లవుతుంటారు. అలాంటప్పుడు మరల అవకాశం కల్పించుకొని మరొకమారు ఆ విషయాలను ప్రస్తావించాలి. అంతేగాని అతనిని ఏ విధముగానైన ప్రభావితున్ని చేయాలనే ఆలోచనతో అతనిని వెంబడిస్తూ, అతనిని విసిగిస్తూ, ఒకే విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ, ఈ రోజు ఎలాగైన స్వీకరింపజేయాలనే ఆలోచనలతో, ఈ రోజు నీవు స్వీకరించవలెను అనే పట్టుదలతో వ్యవహరించినచో అతడు విరక్తి చెందును. సమీపంలో ఉన్న వారు కూడ దూరమవుతుంటారు. ప్రారంభములో అతనిలో కల్గిన మంచి అభిప్రాయము కూడ దూరమవుతు ఉంటుంది. అందుకోసమే సందర్భానుసారము, స్వభావము ప్రకారము ప్రచారము చేయుట ఎంతో అవసరము. ప్రచారములో స్థిరత్వ స్వభావముతో పాటు వ్యక్తిగత సంబంధములను పెంచుకొను అవసరము గలదని ఈ విషయము స్పష్టము చేయును. వ్యక్తిగత సంబంధములతోనే ఇతరుల స్వభావమును గుర్తించ వచ్చును.

అందుకే మన ప్రచార కార్యక్రమములను క్రమం తప్పకుండా నిర్వహించవలెను. అంతేగాని సంవత్సరంలో ఒకటి లేదా రెండు సార్లు ప్రచార వారోత్సవాలను నిర్వహించి, రహదారులపై లిటరేచర్ పంచిపెట్టి, ప్రచార హక్కు చెల్లించినామని భావించకూడదు.

ప్రస్తుతం ఇక్కడి పౌరసత్వం పొందుటకై అనేకులు వేచి ఉన్నారు. అందులో కొందరు ఆరోగ్యవంతులు, యువకులు. మరి కొందరు పెద్ద వయస్కులు. వీరందరి అభ్యర్థనలను క్షుణ్ణముగా పరిశీలించి వారికి పౌరసత్వం ఇచ్చేవరకు వారందరు ఖాళీగానే ఉంటారు. ఇలాంటి వారందరు వారు ఆరోగ్యం దృష్ట్యా మరియు వారి వయస్సు దృష్ట్యా ప్రచార కార్యక్రమానికి తమను తాము సమర్పించుకోవాలి. లెటరేచర్‌ను పంచిపెట్టుటకై అధిక సమయంను కేటాయించాలి. వారికి ఇక్కడి భాష రాకున్నను వారు లెటరేచర్ పంచిపెట్టవచ్చును, క్యాసెట్‌లను ప్రదర్శించవచ్చును. ఒకవేళ రహదారుల వెంట కర పత్రాలను పంచి పెట్టదలచుకున్నచో ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని, అందుకు అనుగుణముగా పంచిపెట్టాలి. ఇందుకు పౌరసత్వం కోసం ఎదురుచూసేవారు అర్హులు. పైగా వారి పుణ్యఫలము లభించును. ఇదొక సత్కార్యము, పైగా ప్రచార బాధ్యతను నిర్వహించిన వారగుదురు. వాటి శుభముల వలన కూడ వారి సమస్యలు దూరమై వారికి తొందరగా పౌరసత్వం కూడ లభించవచ్చును. ఏది ఏమైనప్పటికి ఒక శాశ్వత ప్రణాళికను అనుసరించి ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, వారికి కావలసిన లెటరేచర్‌ను అందించడం ప్రచార శాఖ బాధ్యత. దాని ప్రకారమే నడుచుకోవాలి. అందులో

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

సూచించిన విధముగానే సంభాషణలు జరపాలి. వివేకపు అర్థాలను దృష్టి యందుంచుకోవాలి. ఈ కార్యక్రమములో పదవి దారులు కూడ పాల్గొనాలి. గతంలో సేవలందించిన వారిని కూడ పాల్గొనునట్లు చేయాలి. అంతేగాని నేను పౌరసత్వం కోసం ప్రయత్నించే వారిని పాల్గొనవలెనని సూచించినందున వారే పాల్గొంటారని భావించుకోకూడదు. ప్రత్యేకించి ప్రచారకులు కేవలం నామ మాత్రముగానే కాకుండా ప్రచారం కోసం అధిక సమయమును కేటాయించాలి. ప్రస్తుతమున్న ప్రపంచ పరిస్థితులను బట్టి మీరు ప్రాపంచికములో మునిగిపోయినందున నేటి ప్రపంచ పరిస్థితులు ఇలా ఏర్పడినవని, అల్లాహ్ తఆలా అసంతృప్తి వలన ఏర్పడుచున్నవని ప్రపంచానికి మనము స్పష్టముగా తెలుపవలసిన అవసరమున్నది. కనుక అల్లాహ్ తఆలాను ఆశ్రయించి నిజమైన ధర్మమును అన్వేషించగలరు. ఉత్తమోత్తమ ఉపదేశ ఆదేశము గలదు. అనగా ఈ విధముగా వివేకముతో ప్రచారము చేయబడును. అనగా సహనము, మృదుత్వము, హృదయమును ప్రభావితం చేసే విధముగా ప్రచారము చేయవలెను.

వివేకము, మంచి ఉపదేశము, గట్టి నిదర్శనముతో ప్రచారము చేయవలెనని అల్లాహ్ తఆలా ఆదేశించెను. కనుక దీని ప్రకారము మనము అమలు చేయవలెను. స్థిరమైన పద్ధతిలో ఈ పనిని చేయుట మన కర్తవ్యము. దీని ఫలితములను నేను సృష్టింతునని అల్లాహ్ తఆలా తెలిపెను. ఎవరు మార్గభ్రష్టులగుదురో, ఎవరు సన్మార్గములో పయనింతురో అను విషయములు అల్లాహ్ తఆలాకే తెలుసు. మీరు బలవంతముగా ఎవరికి మార్గదర్శనము అందించలేరని కూడ మరో చోట తెలిపెను. కాని ప్రచారము చేయుట, సందేశ మందించుట, సత్య సందేశమందించుట మీ కర్తవ్యము. ఇస్లాం విశిష్టతలు, సుందరమైన బోధనలను ఇతరులకు తెలుపుచుండుము. వాటిని అనుసరించుము. మానవుడు సర్వజ్ఞుడు కాదు. సమయాన్ని వృధా చేయకుండా నేను కేవలం మార్గదర్శనం పొందువారికే సందేశం అందిస్తానని మానవుడు అనలేడు. ఎవరు ప్రభావితం చెందుదురో మానవునికి తెలియదు. ఎవరు ప్రభావితులు అగుదురు, ఎవరు ప్రభావితులు కారు అని తెలుసుకునే పరిజ్ఞానంను అల్లాహ్ తాలా మానవునికి ఇవ్వలేదు. అందుకే అల్లాహ్ తాలా ఆదేశాను సారం ఎందుకు సత్ఫలితములు బహిర్గతము కాలేదు, ఎందుకు వంద శాతం ప్రజలు మన ప్రచారానికి ప్రభావితులై ఇస్లాంను స్వీకరించలేదు? అనే విషయములకు మనము బాధ్యులము కాదు. ఒకవేళ అల్లాహ్ తాలా మనతో ప్రశ్నించదలచినచో కేవలం మీరు సందేశమును అందించినారా?, లేదా మీరు ఎందుకు ప్రచార హక్కును నెరవేర్చలేదు? అల్లాహ్ తాలా సూచించిన విధముగా ఎందుకు ప్రచారం చేయలేదు? మార్గదర్శనం ఎవరు పొందారు?, ఎవరు పొందలేదు? అనే విషయాలు కేవలం అల్లాహ్ తాలాకు మాత్రమే తెలియును. ఒకవేళ మనము మన హక్కును నెరవేర్చినచో మనము మరణించిన తరువాత ప్రపంచీకులు ఇస్లాం సందేశం మా వరకు చేరలేదని సాకులు చూపుటకు, మరియు మాకు ఇస్లాం సందేశం లభించనిచో ఇందులో మా తప్పిదము ఏమిటి? అని సమాధానం ఇచ్చుటకు అవకాశం ఉండదు.

కొందరి వరకు సందేశం అందుతుంది. దానిని అర్థం చేసుకుంటారు. కాని దురదుష్టం కొద్దిఏదో ఆటంకము వారిని వెంబడించును, ఫలితముగా వారు ఇస్లాంను స్వీకరించలేక పోవుదురు. యూరప్ దేశానికి చెందిన ఒక దేశపు ముబల్లిఘ్ గారు రెండు రోజుల క్రితం నాకు ఈ విధముగా ఒక ఉత్తరము వ్రాసిరి: మిమ్ములను కలసిన ఫలాన ఫలాన వ్యక్తులు జర్మని వార్షిక సభలో కూడ పాల్గొన్నారు, జల్సా పరసరాలను చూసి ఎంతో ప్రభావితం చెందారు, ఎన్నో సార్లు బైఅత్ చేయుటకు కూడ ప్రయత్నించారు కాని దురదృష్టం కొద్ది ఏదో ఒక ఆటంకం వారిని వెంబడిస్తుంది. వారికి ఇస్లాంను స్వీకరించే అదృష్టం ఉన్నదో? లేదో? ఇది కేవలం అల్లాహ్ తాలాకే తెలియును. కాని మనము మాత్రం మన ప్రయత్నములను కొనసాగించాలి. వారికి ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధలను గూర్చి పూర్తి అవగాహణ కల్పించాలి.

ప్రచారం విషయంలో మీకు తెలియజేయు మరొక విషయం ఏమిటనగా, ప్రచారం చేసి మీరు ఎందరిని అహ్మదీయులుగా మార్చారని కొందరు ప్రశ్నించెదరు. స్వయముగా మరల ఇట్లందురు, ముసల్మానులు మిమ్ములను ముసల్మానులుగా భావించడం లేదు కాదా?. మీరు ప్రచారం చేస్తున్న విధముగా, ఇస్లాం సందేశంను అందజేస్తున్న విధముగా చూసినచో మీకు ఎంత కాలం పడుతుంది?. పైగా మీ విషయాలు వివేకంతో కూడినవి, వాస్తవమైనవి అని కూడ స్వీకరిస్తుంటారు. ఎందరో నన్ను ఈ విధముగా ప్రశ్నించారు, అనేక చోట్ల ప్రశ్నించారు. కొన్ని రోజుల క్రితం నేను చేసిన జర్మని పర్యటనలో కూడ ఒక జర్నలిస్ట్ నన్ను పై విధముగా ప్రశ్నించెను. అందుకు మ సమాధానం ఎల్లప్పుడు ఒకే విధముగా ఉంటుంది. మా పని ప్రచారం చేయడం. ఇస్లాం సందేశమును అందించడం. మా బాధ్యతల నుండి మేము వెనుకడుగు వేయలేము. మేము వెనుకడుగు వేయము కూడ. మేము మా పనిని చేసకుంటూ పోతాము. సన్మార్గం పొందు వారేవరు? పొందని వారు ఎవరు? అనే విషయం కేవలం అల్లాహ్ తాలాకు తెలియును. మాకు అప్పగించిన బాధ్యతను మేము నెరవేర్చదెము. కాని ఏనాటికైనా అల్లాహ్ తాలా అతని ప్రవక్తయే విజయము పొందునని అల్లాహ్ తాలా వాగ్ధానము చేసి ఉన్నాడు. ఇన్షా అల్లాహ్, అందుకే ఒక రోజు తప్పకుండ మేమే అందరి కన్న అధికులము అగుదుము అనే నమ్మకం మాకు గలదు. ఇన్షా అల్లాహ్.

నేను పఠించిన సూక్తిని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ కొన్ని ఆదేశములిచ్చిరి. ఇస్లాం వ్యతిరేక శక్తులు వారిని ఏ విధముగా బాధించుటకు ప్రయత్నించినను వారు (అ) మాత్రం పవిత్ర ఖుర్ఆన్ సూక్తిలో పేర్కొనట్లుగానే సామరస్యతను ప్రదర్శిస్తూ, తగాదలకు చోటు ఇవ్వకుండా సమాధానం ఇచ్చేవారు. అంతేగాకా వారు తమ పుస్తకములో ఈ విధముగా వ్రాసిరి:

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

వారు అలైహిస్సలాం ఇట్లనిరి: "సమాధానము నిచ్చు సందర్భమున మేమెన్నడు సహనము, మంచితనమును వీడలేదని అల్లాహ్ తఆలాకు తెలుసు. ఎల్లప్పుడు మృదువైన, సున్నితమైన పదాల ద్వారనే సమాధానం ఇచ్చేవాడిని. కొన్ని సందర్భాలలో వ్యతిరేకుల తీవ్రమైన పీడనము సృష్టించు రచనలకు బదులుగా జాతి తమ ఫలితము పొందినామనే భావనతో ఆగ్రహమును నిగ్రహముగా మార్చుకొను ఉద్దేశముతో వివేకముతో కూడిన కాని కాస్త కఠినమైన వైఖరిని అవలంభించబడెను. వ్యక్తిగత లేదా ఆగ్రహానికి గురి చేయుటకు కాక وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ (అన్నహల్ :126) ను పాటించుచు ఒక వివేకముతో ఈ కఠినత్వము పాటించబడెను. అది కూడ వ్యతిరేకులు అవమానము, అమర్యాద, దూషణలో హద్దులు దాటినప్పుడు మాత్రమే. మా యజమాని, ప్రపంచ అధినేత, గర్వకారణమైన మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి దారుణమైన, కుట్రపూరిత పదములను వారు ఉపయోగించి శాంతిని భంగపరిచే అస్కారమున్నప్పుడే ఆ వివేకమును మేము పాటించితిమి."

(అల్ బలాఘ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పుట 385)

కావున వ్యతిరేకులు అలా కఠినమైన పదాలను ఉపయోగిస్తున్నప్పుడు, وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ యొక్క అర్థం ఈ సమయంలో ఈ విధముగా మారును. అనగా ఇతరులను అదుపులో పెట్టుటకు కొంత వరకు కఠిన పదజాలమును ఉపయోగించ వచ్చును. ముఖ్య ఉద్దేశము కేవలం అల్లరిని, అరాచకాలను అణిచివేయడం. అనగా ఉద్రిక్తత పరిస్థితులను అణిచివేసి వారికి స్వచ్ఛమైన బోధనలతో కూడిన సందేశాన్ని అందించడం ముఖ్యం. ఇది తప్పని సరి. అంతేగాని వ్యతిరేకులు అనుసరించిన ఏ దుర్మార్గాన్ని కూడ వారు (అ) అనుసరించలేదు. అంతేగాకా వారు చట్టాన్ని, ప్రభుత్వ విధాదనాలను కూడ అనుసరించాలని కూడ సూచించిరి. అల్లరులను కూడ వారు ఆధారలతో అరికట్టి ప్రభుత్వానికి మేలు చేసిరి. మొత్తానికి పౌరుషం చూపించవలసిన సందర్భాలలో వారు పౌరుషంను కూడ ప్రదర్శించిరి.

మరో చోట వారిట్లనిరి. "సత్యమును దాచి పెట్టుచు వాస్తవరహిత విషయమును కూడ మేము ధృవీకరించుట وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ సూక్తి భావము కాదు. దేవుడని ప్రకటించుకొను, మా ప్రవక్తను భవిష్యవాణిగా అసత్యుడని ప్రకటించే, హజ్రత్ మూసాను దోపిడిదారుడని నామకరణం చేసే వ్యక్తిని సత్కార్యుడని మేమెలా భావించగలము. ఇలా చేయుట సత్ప్రవర్తన అనబడునా ? కానే కాదు. ఇది దాంబికము, అవిశ్వాసములో ఒక భాగమగును."

(తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 305)

కావున ప్రచారం చేయునప్పుడు అనుసరించవలసిన ఈ విధానాల మధ్య గల వ్యత్యాసములను మనము సదా గుర్తుంచుకోవలెను. ఇతరులకు మన సందేశాన్ని అందించాలనే ఆలోచనలో పౌరుషంను పూర్తిగా వదిలి వేయకూడదు. కాని తగాదలకు ఎలాంటి అవకాశమును కల్పించరాదు. కొన్ని సమయాలలో వారి ఆధారాలనే వారిపై వేసి వారి ఎంత వరకు సత్యతతో ఉన్నారో చూడవలసి ఉండును. కావున వ్యతిరేకులు అధికముగా ఆరోపణలు చేయుచున్నప్పుడు లేదా వారు ఉపయోగించే పదాలలో కఠినత్వం అధికమైనప్పుడు, దూషణలు ఉన్నప్పుడు, అక్కడ ఏర్పడే ఉద్రేక పరిస్థితులను అణిచివేయుటకు కఠినముగా వారిని అడ్డుకోవలసి ఉంటుంది.

మృదుత్వమనగా మెత్తబడుచు భయపడి ప్రతి విషయమును ధృవీకరించుట కాదని నేనింతకు ముందు కూడ చెప్పియుంటిని. వివేకము తప్పనిసరి. మృదుత్వము, సద్గుణములు కూడ అవసరమే. కాని తప్పును కూడ తప్పని చెప్పుట అనివార్యమే.

వివేకమనగా పిరికితనము కాదని లేదా తమకు దగ్గర చేసుకొనుటకు పొరపాటును ధృవీకరించుట కాదని సదా గుర్తుంచుకోవలెను. ఉదాహరణకు కొందరు ప్రపంచీకులు స్వేచ్ఛ పేరుతో కొన్ని చట్టాలను రూపొందించారు, కాని వాటిని ధర్మ శాస్త్రము ఏ విధముగాను అనుమతించడం లేదు. ఒకవేళ వారి చట్టాలను సరికావని వారికి తెల్పినచో వారు ఈ అహ్మదీయులు తమకు తాము తీవ్రవాదము నుండి దూరం ఉన్నట్లుగా ప్రచారం చేసుకుంటూ, అందుకు వ్యతిరేకముగా ప్రసంగాలు చేస్తూ మేము తీవ్రవాదులము కాము అని ప్రచారము చేసుకుంటూనే కొన్ని విషయాలలో కఠినముగా వ్యవహరిస్తున్నారని భావిస్తుంటారు. అందుకు ఉదాహరణగా స్త్రీలతో కరచాలం చేయకపోవడం, స్వలింగ వివాహాలను వ్యతిరేకించడం వంటి వాటిని చూపిస్తారు. కొన్ని రోజుల క్రితం జర్మని పర్యటనలో కూడ నన్ను పై విషయాలలో ప్రశ్నించడం జరిగింది. నేను వారికి సమాధానం ఇవ్వగా వారు ప్రతికూల భావనలను తమలో కల్పించుకున్నారు. కాని అధికులకు వాస్తవం అర్థమైనది. పోరాటం చేయవలసిన అవసరం మనకు లేదు. కాని తప్పును మాత్రం మనము తప్పకుండా ఖండించాలి.

కొన్ని రోజుల క్రితం యు.కేలోని ఒక రాజకీయ నాయకుని గూర్చి అతడు పార్టి అధ్యక్ష పదవికి పోటి చేయుచున్నాడనే విషయం ప్రచారం జరిగింది. కాని అధికులు వారిని అధ్యక్ష పదవికి అనర్హులని తెల్పి చెప్పడం జరిగింది. అందుకు గల కారణాలు ఒకటి వారు స్వలింగ వివాహాలను వ్యతిరేకించడం, రెండవది గర్భమును తొలిగించుటను ప్రోత్సహించక పోవడం. ఈ రెండింటికి వ్యతిరేకముగా మేము ఒక్క పదము కూడ వినలేమని ఇక్కడి ప్రజానికం తేల్చి చెప్పినది. స్వలింగ వివాహాల విషయంను చూసినచో పవిత్ర ఖుర్ఆన్ మరియు బైబిల్ కూడ అలాంటి చర్యలకు పాల్పడేవారిపై దేవుని ఆగ్రహం శిక్ష రూపంలో కురుస్తుందని తెలుపడం జరిగింది. కాని కొన్ని సందర్భాలలో గర్భమును తొలిగించు కోవడం కూడ సమంజసమే నని ఇస్లాం కూడ తెల్పుతుంది. మొత్తానికి వారి అభిప్రాయాలు ఇందుకు భిన్నముగా ఉన్నాయి. వారు వీటిని అర్థం చేసుకోవడం లేదు.

అదే విధముగా మరొక పార్టి ఆధ్యక్షుడు కేవలం స్వలింగ వివాహాలకు వ్యతిరేకముగా ఉన్నందుకు అతడు ఆ పార్టి పదవికి రాజినామ చేయవలసి వచ్చింది. ఈ విధముగా నేను నా విశ్వాసానికి, రాజకీయ జీవితానికి మధ్య సందిగ్ధంలో పడినందున నేను నా విశ్వాసాన్ని కాపాడుకొనుటకే ఆ పదవికి రాజినామ చేశానని కూడ వారు తెల్పుకొనిరి.

తమ మతమును కూడ వాస్తవముగా ఆచరించని ఈ ప్రాపంచికులు తమ ప్రాపంచిక వ్యవహారములను మతము కొరకు త్యాగము చేయుచు తల వంచకుండా పిరికితనము చూపనప్పుడు సదా కొనసాగు శాసనమును విశ్వసించే మనము ఎంత గట్టి విశ్వాసము కలిగియుండవలెను. తమ ప్రాపంచిక సంబంధములలో, ప్రచార సంబంధములలో కూడ వివేకముతో, గట్టి నిదర్శనములతో ఈ విషయములను ఖండించవలెను. తమ ప్రాపంచిక లాభముల కొరకు ఈ విషయములతో భయపడకూడదు. వీరితో సంబంధములు






బెడిసికొట్టునని ప్రతి విషయములో తల ఊపకూడదు. వివేకముతో మాట్లాడినచో సంబంధములు బెడిసికొట్టవు. నేను ముందుగా తెల్పినట్లు సన్మార్గం పొందువారు ఎవరు అనేది కేవలం నాకే తెలుసునని అల్లాహ్ తెలిపెను. కావున సన్మార్గం పొందవలసిన వారి హృదయాలను అల్లాహ్తా లాయే స్వయముగా తెరుచును. పదవిదారులు ప్రత్యేకంగా ఇటువైపు దృష్టి సారించవలెను. పిరికితనమును అధికముగా ప్రదర్శించు కొందరిని నేను చూచితిని. వ్యతిరేకతను పట్టించుకోకూడదు. వ్యతిరేకత ప్రచార మార్గములను తెరుచును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. "సత్యమును అసత్యము ఎంత గట్టిగా వ్యతిరేకించునో అంతే గట్టిగా సత్యపు శక్తి, బలము వెలువడును. వేసవిలో వేడి ఎంత ఎక్కువగునో అంతే ఎక్కువగా వర్ష కాలములో వర్షము పడునని వ్యవసాయకులు అంటారు. సత్యమును ఎంతగా వ్యతిరేకింతురో అంతే ఎక్కువగా అది ప్రకాశించినట్లు తమ వైభవమును ప్రదర్శించును. ఇదొక సహజ దృశ్యము. మా గురించి ఎక్కడ ఎక్కువ ఆందోళన జరిగినదో అక్కడ ఒక జమాఅత్ సిద్ధమైనట్లు, ఎక్కడి ప్రజలు విని మౌనము పాటిస్తారో అక్కడ ఎక్కువ ప్రగతి లభించదని మాకు అనుభవమైనది."

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 310-311)**

నేడు కూడ మనకు ఈ దృశ్యములు కనిపించును. కొన్ని రోజుల క్రితం జర్మని వార్షిక జల్సాలో పాల్గొన్న అల్ జజాయిర్కు చెందిన ఒక అహ్మదియేతర ప్రముఖ వ్యక్తితో నా భేటి జరిగింది. అతడు నన్ను కలసుకొనుటకు నా వద్దకు వచ్చెను. అతడు నాతో ఇట్లు అనెను: అల్ జజాయిర్లో మీ జమాఅత్ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటుంది అనే విషయం వాస్తవమే. కాని ఆ వ్యతిరేకత వలన ఆ దేశాలలోని నలువైపులకు జమాఅత్ సందేశం చేరుకుంది. ప్రజలు జమాఅత్ను గూర్చి తెలుసుకుంటున్నారు. ఈ వ్యతిరేకతల వలన దేశం నలుమూలలకు చేరుకున్న మీ జమాఅత్ సందేశమును బహుశా మీరు 10 నుండి 20 సంవత్సరాల వరకు క్రమం తప్పకుండా ప్రయత్నించిన అందించలేక పోవుదురు. ఈ విషయాన్ని అక్కడి అహ్మదీయులు కూడ వ్రాస్తుంటారు. దేశ పరిస్థితులు ఏ మాత్రం జమాఅత్కు అనుకూలముగా మారినను దేశంలో ఎంతో మంది జమాఅత్లో చేరుటకు సిద్ధముగా ఉన్నారని వ్రాస్తున్నారు. అందుకే వ్యతిరేకతలు లేదా ప్రాపంచికులతో భయపడకూడదు. కని వివేకము తప్పనిసరి. మానవుని మాటలు, కర్మలు ఒకే విధముగా యుండుట కూడ ప్రచారానికి అనివార్యము. చెప్పినవాటిని ఆచరించవలెను కూడ. వివేకవంతమైన మాటలు కూడ అప్పుడే వెలువడుతాయి. మీ మాటలు, చేతలు ఒకే రకంగా యున్నప్పుడు ఇతరులను ప్రభావితం చేయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయం వైపు శ్రద్ధను చూపుతూ మరొక చోట ఇట్లు తెల్పిరి:

"అనేక మంది మౌల్వీలు, ఉలమాలు గద్దీలపై నిలుచొని తమకు తాము ఉప ప్రవక్తలమని, ప్రవక్తల వారసులమని ప్రకటించుకొంటూ ఉపన్యాసాలు చేస్తూ తిరుగుతుంటారు. గర్వం, అహం, దుశ్చర్యల నుండి దూరముండుమని బోధిస్తారు. కాని వారి ఉపన్యాసాలు మీ హృదయంపై ఎంత వరకు ప్రభావితం చేస్తున్నాయిని అనే విషయం ద్వారా వారి ఆచరణలు, వారి నడవడిక ఎంత వరకు సమంజసంగా ఉన్నవో ఒక్కసారి మీరే ఆలోచించండి. ఒకవేళ ఇలాంటి వారు ఆచరణపరమైన శక్తిని కల్గి ఉన్నచో, వారు బోధించుటకు ముందు ఆచరించి చూపినచో పవిత్ర ఖుర్ఆన్లో **లిమా తఖూలూన మాలా తఫ్అలూన్** (అస్సఫ్:3) అని ఎందుకు అల్లాహ్ తాలా పేర్కొన్నాడు?. ప్రపంచములో బోధించి ఆచరించని వారు ఎందరో ఉందురు, ఉన్నారు, ఇకపై కూడ ఉంటారని ఈ సూక్తియే స్పష్టముగా తెల్పుచున్నది. అందుకే నేను తెల్పుచున్న ఈ విషయమును మీరు శ్రద్ధగా ఆలకించుము. ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. అదేమనగా, ఒకవేళ మానవుని సంభాషణలు మనస్ఫూర్తిగా జరుగనిచో, ఆచరణా ప్రయాం కానిచో అవి ఇతరులపై ఏ మాత్రం ప్రభావం చూపలేవు. ఈ ఒక్క విషయం ద్వారనే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛత బహిర్గమవుతుంది. ఎందుకనగా వారు సాధించిన విజయాలు, హృదయాలను వారు ప్రభావితం చేసినంతగా ఆథమ్ సంతానంలోని ఏ ప్రవక్త కూడ చేసి చూపలేదని, సాధించలేదని వారి చరిత్రలే సాక్ష్యమిస్తున్నవి. ఇది సాధ్యమ వడంనకు గల కారణం, వారి (స) గారి ఆచరణలు, సంభాషణలు రెండు ఒకదానికి మరొకటి అనుకూలముగా ఉండడం."

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 67-68)**

మరల వారిట్లు తెల్పిరి: " మరల గుర్తుంచుకొనుము, ఆచరించి చూపనంత వరకు కేవలం పదాలు, మాటలు ఏ మాత్రం ప్రభావం చూపలేవు. ఆచరణకు నోచుకోలేని సంభాషణలకు అల్లాహ్ దృషిలో ఏ మాత్రం విలువ ఉండదు. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: **కబుర మఖ్తన్ ఇన్దల్లాహి అన్ తఖూలూ మాలా తఫ్ అలూన్** (అస్సఫ్ :4) "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 77)**

మరల వారిట్లు తెల్పిరి: " విశ్వాసి ఎల్లప్పుడు దూర దృష్టిని కల్గి ఉండాలి. దాంభికత్వంను, పిరికితనంను వదిలి వేయాలి. ఎల్లప్పుడు తమ మాటలను, ఆచరణలను సరిగా ఉండునట్లు చూసుకోవాలి. ఏ విధముగానైతే సహాబాలు తమ జీవితంలో పోల్చి చూపినట్లుగా వాటిలో కూడ పోలికలు ఉండాలి. మీరు కూడ వారి అడుగు జాడలో నడుస్తూ మీ స్వచ్ఛతను, విధేయతను ప్రదర్శించుము."

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 374)**

మరొక చోట వారు ఇట్లనిరి: " ఇస్లాంను రక్షించుకొనుటకు, దాని స్వచ్ఛతను బహిర్గత పర్చుటకు ముందుగా మీరు స్వచ్ఛమైన ముస్లింల నడవడికను నడిచి చూపుము. దాని ప్రత్యేకతలు, దాని ఘనతను ప్రపంచములో వ్యాపింప జేయుము."

**(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 323)**

ప్రచారము కొరకు కూడ తమ స్థితులలో కూడ పవిత్ర మార్పులు చేసుకొనుట అనివార్యము. ఒక నిజమైన ముస్లిం వలె మారినప్పుడు ఇతరులకు తప్పక ఆకర్షణ కలుగును. ఆయా ఉదాహరణను చూచి ప్రజలు దృష్టి సారింతురు. ఈ విధముగా ప్రచారము చేయకముందే ప్రచారమునకు మార్గములు తెరుచుకోవడం మొదలగును. దీని ప్రకారము ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! **(ఆమీన్)**

☆☆☆☆☆

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2017 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశములు **13,14,15 అక్టోబర్ తేదీలలో (శుక్రవారము, శనివారము, ఆదివారము)** జరుగును.

**(ఇన్షా అల్లాహ్)**

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు అన్ని ఉపశాఖల స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి. సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే3న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి. **(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

(1వ పేజి తరువాత చదువుము)

నూర్ అహ్మద్ అనబడే మా పిన నాన్న ఆఫిజాబాద్ తాలుకాలోని భడి చెట్టాకు చెందిన వారు. అతడు ఒక రోజు మిర్జా సాహేబ్ తానే మసీహ్ నని ఎందుకు నిదర్శనము చూపించడం లేదు? అని నన్ను ప్రశ్నించెను. అందుకు నేను వారి సత్యతకు బహిర్గతమైన నిదర్శనాలలో ప్లేగ్ వ్యాది కూడ ఒక నిదర్శనమే అని, అది వారి భవిష్యవాణి ప్రకారం ప్రభలుచున్నది, నెమ్మది నెమ్మదిగా ప్రపంచమును మింగెస్తున్నదని సమాధానం ఇచ్చాను. అందుకు అతడు ఈ ప్లేగ్ వ్యాది మమ్ములను ఏమి చేయదు, వాస్తవానికి ఈ మహమ్మారి మిర్జా గారిని అంత మొందించుటకు ప్రభలుచున్నది, దీని ప్రభావం కేవలం వారిపైనే పడును, మాపై ఏ లాంటి ప్రభావాన్ని చూపదని తిరిగి సమాధానం ఇచ్చెను. ఇంతటితోనే మా సంభాషణలు పూర్తి అయినాయి. ఒక వారం రోజుల తరువాత నేను లాహోర్‌కు ఒక పనిపై వెళ్ళినప్పుడు మా పిన నాన్న ప్లేగ్ వ్యాది సోకడం వలన మరణించిన విషయం తెలిసింది. మా సంభాషణలకు వారి గ్రామమంతయు సాక్షిగా ఉన్నది. ఈ సంఘటనను కప్పిపుచ్చుటకు ప్రయత్నించినను కప్పిపుచ్చలేరు.

అదే విధముగా మియాఁ మెహరాజోద్దీన్ గారు కూడ లాహోర్ నుండి ఈ విధముగా వ్రాసిరి, మౌల్వీ ఫాజిల్ మరియు మున్షి ఫాజిల్ పరీక్ష ఉత్తీర్ణులైన మౌల్వీ జైనులాబిదీన్ గారు మౌల్వీ గులాం రసూల్ ఖిలాహ్ గారి బంధువులలో ఒకరు. అతడు ధార్మిక విద్యాభ్యాసంను కూడ పూర్తి చేసెను. అందువలన అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్‌లో ఒక ఉపాధ్యాయునిగా నియమితులైరి. అతడు మౌల్వీ ముహమ్మద్ అలి సియాల్ కోటి గారితో హుజూర్ (అ) గారి సత్యతపై కశ్మీరి వీధిలో వాదోపవాదం చేసెను. ఆ తరువాత కొన్ని రోజులకే ప్లేగ్ వ్యాది భారిన పడి మృతి చెందెను. కేవలం అతడు ఒక్కడే గాకుండా అతని భార్య మరియు అకౌంటెంట్ జర్నల్ విభాగంలో ఉద్యోగం చేయుచున్న అతని అల్లుడు కూడ ప్లేగ్ వ్యాది సోకడం వలన మరణించెను. ఈ విధముగా అతని కుటుంబములోని 17 మంది వాదోపవాదం (ముభాఇలా) చేసిన తరువాత మృతి చెందిరి.

ఇది విచిత్రమైన సంఘటన కాదా!, ఇందులోని రహస్యం ఎవరు అర్థం చేసుకోవడం లేదా?. వారి దృష్టిలో నేనే అసత్యుడిని, మోసగాడిని, దజ్జాల్ అయినప్పుడు మరి ముబాఇలా తరువాత వారే ఎందుకు మృతి చెందుచున్నారు?. నవూజ్ బిల్లాహ్ అల్లాహ్ తాలాతో కూడ పొరపాట్లు జరుగునా?. ఇలాంటి సత్పుర్షులను దేవుడు ఎందుకు శిక్షిస్తున్నాడు?. ఆ శిక్ష మరణ రూపంలో మరియు అవమాన కరముగా ఎందుకు అమలు చేయబడుతుంది?. మరల మియాఁ మెహరాజోద్దీన్ ఈ విధముగా వ్రాసెను. ఇదే విధముగా లాహోర్‌కు చెందిన కరీం భక్ష్ అనే గుత్తేదారుడు ఉండేవాడు. అతడు కూడ హుజూర్ గారి పట్ల దురుసుగా, అగౌరవముగా ప్రవర్తించే వాడు. పదే పదే వ్యవహరించే వాడు. ఎన్నో సార్లు నేను అతనికి నచ్చ జెప్పాను, కాని అతడు నా మాటలను పట్టించుకోలేదు. చివరికి యుక్త వయస్సులోనే తనువు చాలించి ఈ లోకం నుండి శాశ్వతముగా వెళ్ళిపోయెను.

**( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 231-234)**

**123వ జల్సా సాలాన ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. **( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

( 12 వ పేజి తరువాత చదువుము)

గౌ॥ పాఠకులారా! సదా అన్యాయమే అశాంతికి కారణమగును. ఒక దేశము అన్ని హద్దులను దాటి ఇతర దేశముల వనరులను ఆక్రమించినచో మిగతా దేశములు ఈ దౌర్జన్యమును నిరోధించుటకు చర్యలు చేపట్టవలెను. ఇటువంటి చర్యలు సదా న్యాయముతో చేయవలెను. ఇటువంటి ఆచరణీయ చర్యల గురించి ఇస్లాం మనకిట్లు మార్గదర్శనము చేయును.

وَإِن طَائِفَتَانِ مِنَ الْمُؤْمِنِينَ اقْتَتَلُوا فَأَصْلِحُوا بَيْنَهُمَا فَإِن بَغَتْ إِحْدَاهُمَا عَلَى الْأُخْرَىٰ فَقَاتِلُوا الَّتِي تَبْغِي حَتَّىٰ تَفِيءَ إِلَىٰ أَمْرِ اللَّهِ

**(అల్‌హుజరాత్: 10)** అనగా విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కొట్లాడుము.

మానవుని సహజ గుణము, ప్రకృతి అనుసారము ఇస్లాం ఇట్లు బోధించును. ఒక జాతి రెండు వర్గములు, రెండు జాతులు లేదా రెండు దేశముల మధ్య పరస్పరము యుద్ధము సంభవించినప్పుడు సంధి కొరకు ఒక పరిష్కార సమితి లేదా సెక్యూరిటీ కౌన్సిల్ వుండవలెను. అది నోటి మాటలే కాక క్రూరున్ని నివారించి బాధితునికి సహాయమందించవలెను. ఎవడేని ఈ కౌన్సిల్ నిర్ణయమును నిరాకరించినచో VITO చేసినచో అతడు తన మొండి తనము వీడునంత వరకు కౌన్సిల్ మిగతా సభ్యులందరు ఏకమై అతనికి వ్యతిరేకముగా పోరాడవలెను. ఇదే సరైన ఇస్లామ్ లీగ్ ఆఫ్ నేషన్స్ ప్రతిరూపము. ఈ సిద్ధాంతమును విస్మరించినందుకే ప్రస్తుత U.N.O ఐక్య రాజ్య సమితి తన నిర్ణయములను అమలు చేయించుటలో కొన్ని సందర్భాలలో విఫలమగుచున్నది. బలమైన దేశములు, జాతులు బలహీన దేశములు, జాతుల హక్కులను కాలరాయుచున్నవి. శాంతి స్థాపనకు ఇస్లాం బోధనలను ఆచరించనంత వరకు ప్రపంచములో స్వయముగా రూపొందించిన ఈ సిద్ధాతంముల ద్వారా శాంతి ఏర్పడదు. ఇస్లాం సిద్ధాంతములను వీడిన ఫలితమే ఇరాక్ వినాశనము, లీబియా రక్తసిక్త విప్లవము, సీరియా రక్తపాత అల్లర్లు, ఈజిప్ట్ ప్రస్తుత సంక్షోభ రూపంలో వెలువడుచున్నది. సరైన సమయంలో ఈ పరిస్థితులను అదుపు చేయనిచో నిశ్చయముగా ఇవి మూడవ ప్రపంచ యుద్ధమునకు సంకేతమగును. ఈ ప్రమాదములను గమనించి హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా సయ్యద్నా హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా ఇజ్రాయీల్ ప్రధాన మంత్రి మిస్టర్ బిన్యామీన్ నితిన్‌యాహూ, కెనడా ప్రధాన మంత్రి మిస్టర్ స్టీఫెన్ హార్పర్, ఇస్లాం ప్రజా స్వామ్య ఈరాన్ అధ్యక్షుడు గౌ॥ మహ్మూద్ అహ్మద్ నజాదీ, సవూది అరబ్ రాజు మిస్టర్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అజీజ్ అస్సవూద్, అమెరికా అధ్యక్షుడు గౌ॥ బరాక్ ఒబామా పేరున సదుద్దేశముతో ఉత్తరములు వ్రాసి దిగజారుచున్న ప్రస్తుత ప్రపంచ శాంతి స్థితి, అణు శక్తి యుద్ధ భయంకర నీడ నుండి రక్షణ పొందుటకు పరస్పరము సంభాషణల ద్వారా శాంతి, న్యాయ స్థాపనకు కృషి చేయవలెనని హృదయపూర్వకముగా కోరిరి. ఏదో రకంగా ఇటువంటి యుద్ధము మొదలైనచో అది మానవుల ప్రాణాలను కోల్పోవు నిరంతర దృశ్యమగును. వికలాంగులుగా, అంగవైకల్యముతో జన్మించు భావి తరాలు కూడ ఈ యుద్ధముతో బాధపడును. నా దృష్టిలో ఇటువంటి స్థితిలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును వినాశనము నుండి రక్షించుటకు నిశ్చయముగా ప్రయత్నము చేయవలసిన అవసరమున్నదని హుజూర్ తెలిపిరి. అందరి సృష్టికర్త అయిన దేవున్ని మానవ జాతి వెంటనే గుర్తించవలసిన అవసరము గలదు. మానవ జాతి మనుగడకు అతడే మూలము. వాస్తవానికి ఈ ప్రపంచము తనంతట తానే వినాశనము వైపు పయనించుచున్నది. శాంతి స్థాపనలో మనము విఫలమైనను యుద్ధ మేఘాలు కొన్ని చిన్న దేశాల వరకే పరిమితమగునను అపోహను మనము తొలగించుకోవలసిన అవసరమున్నది. యదార్థమేమనగా ఈ యుద్ధము ఆసియాలోని పేద దేశముల నుండి వెలువడి యూరప్, అమెరికాను కూడ కబలించును. ఈ విషయములో మరింత సమాచారము కొరకు "WORLD CRISIS AND THE PATHWAY TO PEACE" ను స్వయముగా చదవవచ్చును. తమ మిత్రులను చదువుటకు తప్పక ప్రోత్సహించుము. హుజూర్ ఈ ప్రసంగములు ప్రపంచ శాంతి పట్ల వారి హృదయకాంక్ష, కోరికలకు దర్పణం. ఎంతో విప్లవాత్మకమైనందున వినిన ప్రతి ఒక్కడు తప్పక ప్రభావితమయ్యెను.

బ్రెసిల్స్ (బెల్జియమ్)లో నిర్వహించిన యూరోపియన్ పార్లమెంట్‌లో ప్రసంగము సందర్భమున వివిధ సభ్యులు తమ అభిప్రాయములను తెలిపిరి. వారిలోని ముగ్గురి అభిప్రాయాలను మాత్రమే నేను వెల్లడింతును.

1. జెనీవా (స్విట్జర్‌ల్యాండ్) ఇంటర్‌ఫెయిత్ అంటర్నేషనల్ ప్రతినిధి స్వచ్ఛంద సంస్థ Feed a Family వ్యవస్థాపక అధ్యక్షుడు Bishop Dr. Amen Haward ఇట్లనిరి.

"ఈ వ్యక్తి మాంత్రికుడు కాదు కాని అతని పదములు మంత్రముగా ప్రభావము చేయును. నిదానంగా మాట్లాడినా అతని నోట వెలువడిన పదములు అనంత శక్తి, వైభవము, ప్రభావము కలిగినవి. నా జీవితములో ఇంతటి ధైర్యశాలి వ్యక్తి నేనెప్పుడు చూడలేదు. వారి వంటి ముగ్గురు వ్యక్తులు ఈ ప్రపంచమునకు లభించినచో నెలలో కాదు కొద్ది రోజులలోనే ప్రపంచములో శాంతి గురించి విప్లవము ఏర్పడును. ఈ ప్రపంచము శాంతి, సోదరభావమునకు నిలయము కావచ్చును. గతంలో ఇస్లాం గురించి నేను సదభిప్రాయము కలిగి లేకుంటిని. కాని ఇప్పుడు ఇస్లాం గురించి నా అభిప్రాయమును హుజూర్ ప్రసంగము పూర్తిగా మార్చి వేసినది."

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

2. 30 కంటే అధిక పుస్తకముల రచయిత మాల్టా ప్రొఫెసర్ Arnold Cassola ఇట్లనిరి.

"ప్రపంచ శాంతి స్థాపనకు స్పష్టమైన ప్రతిరూపం ఖలీఫా (అయ్యదహుల్లాహు తఆలా) ఉపన్యాసము. వాస్తవానికి అహ్మదియ్య సంఘము ప్రపంచ మానవులందరి కొరకు శాంతి, సామరస్య అన్వేషణలో గలదు. సంభాషణలకు ఒక వేదికను ఏర్పాటు చేయుచున్నది. తదుకు రాజకీయంగా కూడ వారీ సమస్యను గొప్పగా ప్రవేశపెట్టుచున్నారు".

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

3. ఫ్రాన్స్ యూనివర్సిటి ప్రొఫెసర్Mr. Macro Tiani ఇట్లనిరి.

"హుజూర్ నాయకత్వములో యూరోపియన్ పార్లమెంట్‌లో జరిగిన సమావేశములో పాల్గొనుట నా అదృష్టము. నేనిక్కడ ఒక నిజమైన శాంతి, మానవ హక్కుల గొప్ప నాయకుడు, ధార్మిక స్వాతంత్ర్య మార్గదర్శి ఆధ్వర్యములో నున్నుదుట నాకు గౌరవము, గర్వ కారణమైనది. శాంతి, పరస్పర సంబంధముల గొప్ప నాయకునితో నేను సమావేశమగుట నాకు గర్వ కారణము. "ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని" అను నినాదము అత్యంత శక్తివంతమైనది, శాంతికి మూలము".

(అల్ ఫజల్ అంటర్నేషనల్ 4 జనవరి 2013 పుట 14)

గౌ॥ పాఠకులారా! శాంతినిచ్చు ఇస్లాం ఈ బోధనను, అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం సంస్థ అధినేత సయ్యద్నా హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్

అయ్యదహుల్లాహు తఆలా హృదయపూర్వక ఈ పిలుపును ప్రపంచ జాతులు తిరస్కరించి, విస్మరించినచో ఫలితముగా వారికి మరెక్కడ శాంతి లభించదు. భయంకర, అతి వినాశనమును తప్పక ఎదుర్కోవలసి వచ్చును. అహ్మదియ్య సంస్థ స్థాపకులు, శాంతి సుపుత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రపంచమును ఇట్లు హెచరించిరి.

صدق سے میری طرف آؤ اِسی میں خیر ہے

ہیں درندے ہر طرف مَیں عافیت کا ہوں حصار

అనగా సత్యముతో నా వైపు రమ్ము. నలు వైపుల మృగములున్నవి. నేనే రక్షణ నిలయమును.

మరల ఇట్లనిరి.

"ఓ యూరప్ నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ దీవులలో నివసించువారు! ఏ కల్పిత దేవుడు మిమ్ములను రక్షించలేడు. నగరములను నేలమట్టమగుచు చూచున్నాను. జనావాసములను నిర్మానుష్యమగు చున్నట్లు పొందుచున్నాను. ఆ ఏకైక దేవుడు ఒక కాలము వరకు మౌనము పాటించెను. నీచమైన పనులు అతని కనుల ముందు చేయబడినవి. కానిప్పుడు అతడు ప్రకోపముతో తన ముఖమును చూపును. ఆ సమయము దూరము లేదని విను వాడు వినుము. దైవ శాంతి నీడన అందరిని ఏకము చేయుటకు నేను కృషి చేసితిని. కాని దైవ నిర్ణయ ప్రతులు కూడ పూర్తి కావలసియుండెను. నేను నిజముగా చెప్పుచున్నాను. ఈ దేశ సంక్షోభము సమీపించుచున్నది. నూహ్ కాలము మీ కనుల ముందుకు వచ్చును. లూత్ భూభాగ సంఘటనను మీ కనులు స్వయముగా తిలకించును. దేవుడు ప్రకోపమును నిదానముగా చూపును. కనుక క్షమించబడుటకు మీరు పశ్చత్తాపపడుము. దేవుడిని వదిలిని వాడు మానవుడు కాడు ఒక కీటకము. అతనితో భయపడని వాడు సజీవుడు కాడు నిర్జీవుడు".

(హఖీఖతుల్ వహీ పుట 257)

وَآخِرُ دَعوٰنَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

**"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"**

## తహరీక్-ఏ-జదీద్ చివరి రెండు మాసాలు, వంద శాతం చందా చెల్లింపులకై జమాఅత్ సభ్యులకు వినతి.

తహరీక్-ఏ-జదీద్ చందా చెల్లింపు వాగ్దానాల పరంపర నవంబర్ ఒకటవ తేది నుండి అక్టోబర్ 31 వ తేది వరకు కొనసాగుననే విషయము జమాఅత్ సభ్యులందరికి తెలుసు. ఈ విధముగా చూసినచో 31 ఆగష్టు వరకు 10 మాసాలు పూర్తి అయినాయి. తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించు విషయమును గూర్చి తహరీక్-ఏ-జదీద్ పథకము ప్రారంభకులు సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: " తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించుట వైపు జమాఅత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. సంవత్సరము చివరి వరకు చెల్లించవచ్చునని భావించరాదు. ఒక రోజుకు లభించే పుణ్యఫలమును కూడ తక్కువ అంచనా వేయకూడదు. దానిని వదిలి వేయకూడదు."

**(ప్రసంగము మజ్లిస్ ముషావరత్ ఫిబ్రవరి 12, 1936 )**

ప్రపంచ వ్యాప్తముగా ధార్మిక ప్రచారము మరియు ధార్మిక విస్తరణ కోసం తహరీక్-ఏ-జదీద్ చందాను అధికముగా ఖర్చు చేయడం జరుగుతుంది. కావున తహరీక్-ఏ-జదీద్ సెక్రటరీలను ఉద్దేశించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా హితబోధ చేసిరి: " తహరీక్-ఏ-జదీద్ నిర్వాహణ కార్యకలాపాల దృష్ట్యా అత్యవసరముగా ధనమును ఖర్చు చేయవలసి ఉంటుంది. కావున సెక్రటరీలు చందాను తమ వద్ద ప్రోగు చేసుకోకుండా వెను వెంటనే ఆర్థిక విభాగమునకు చెందిన సెక్రటరీకి చందాను పంపుటకు ప్రయత్నించాలి. "

**(మాలి ఖుర్బాని, పుట 34)**

ఇందుమూలముగా జిల్లా అధ్యక్షుల వారితో, స్థానిక అధ్యక్షుల వారితో, జమాఅత్ అధ్యక్షుల వారితో, సెక్రటెరి తహరీక్-ఏ-జదీద్ వారితో చేయు మనవి ఏమనగా, తమ తమ జమాఅత్ యొక్క వార్షిక బడ్జెట్‌ను పునఃపరిశీలించుతూ నూటికి నూరు శాతం చందా వసూలు చేయబడుటలో ఇన్‌స్పెక్టర్ తహరీక్-ఏ-జదీద్ గార్లకు సహకరించగలరు. ఈ విధముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆల ప్రతిఫలములను పొందు భాగ్యమును కూడ సాధించుకోగలరు.

మీ ప్రయత్నాలన్నింటిని అల్లాహ్ తాలా స్వీకరించుగాకా! జమాఅత్ సభ్యుల ధన, మాన, ప్రాణాలలో అసాధరణమైన శుభములను కల్గించుగాకా!. వారిపై తన అపార దయా, కరుణా కటాక్షాలను కురిపించుగాకా!. (ఆమీన్).

**(వకీలే మాల్ తహరీక్-ఏ-జదీద్, ఖాదియాన్.)**

★★★

## యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 2. Thursday, 12 Oct 2017 Issue No. 41**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ప్రపంచ శాంతి - ఇస్లాం

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసముల రూపంలో**

**ఉపన్యాసకులు:** ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ – ప్రిన్సిపల్ జామిఅ హ్మదియ్య ఖాదియాన్

(చివరి భాగం)

గౌరవనీయులైన పాఠకులారా! ఈ నియమము ప్రకారము బలమైన దేశములు తమ హక్కుల రక్షణ ప్రయత్నములో నిరుపేద, బలహీన దేశముల హక్కులను కాలరాయకూడదు. బీద దేశములతో అన్యాయముగా కూడ ప్రవర్తించకూడదు. ధనిక, బలమైన దేశములకు నష్టము కల్గించు అవకాశములను అన్వేషించుటకు బీద దేశములు కూడ ప్రయత్నించకూడదు. ఇరు పక్షములు న్యాయముతో వ్యవహరించవలెను.

గౌ॥ పాఠకులారా! నీతి, నిజాయితి, న్యాయముతో కూడిన ఈ బోధన బోధన వరకే పరిమితము కాదు ఇస్లాం స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిరి. ఒకసారి మదీనాలో ఒక ముస్లిం, యూదుని మధ్య హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఎవరు గొప్ప అను విషయములో వివాదము తలెత్తెను. అప్పుడు వారిట్లు ఉపదేశించిరి. ఇటువంటి విషయములలో జగడమాడకుము. జాతీయతలో విభేదము సృష్టించుటకు నాకు మూసా అలైహిస్సలాంపై ఆధిక్యతనివ్వకుము. **(బుఖారి కితాబుత్తఫ్సీర్ – సూరతుల్ ఆరాఫ్)** ఇటులనే మరోసారి ఒక యూదుని భౌతికకాయమును తీసుకపోవుచుండెను. వారు ఆ శవమును చూసి గౌరవార్థం నిలబడిరి. దుఃఖ చిహ్నములు వారి పవిత్ర ముఖములో కనిపించుచుండెను. హుజూర్! ఇది ఒక యూదుని శవమని అనుచరులలోని ఒకడు ఆశ్చర్యముతో వేడుకొనెను. వారిట్లనిరి. అవును అతడు కూడ మానవుడే. అతనికి కూడ ప్రాణముండెను. ప్రాణము పోయేటప్పుడు తీవ్ర బాధ కలుగును.

మరోసారి ఖురైష్ వంశపు గౌ॥ స్త్రీ ఫాతిమా మఖ్జూమి దొంగతనం ఆరోపణలో బంధించి ప్రవేశపెట్టడెను. గొప్ప వంశమునకు చెందినందున ఆమె చేతులు కోసివేయకుండా మాధ్యస్థము వహించుటకు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్హును హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనుచరులు పంపిరి. అల్లాహ్ హద్దులలో నీవు మాధ్యస్థము వహించుటకు వచ్చితివా అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అయిష్టతను హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) తో వ్యక్తపరచిరి. అనంతరం అందరి ముందు ప్రసంగించుచు ఇట్లనిరి.

> "ఓ ప్రజలారా! ఒక మంచి వ్యక్తి, ధనికుడు దొంగతనము చేసినప్పుడు క్షమించి, బీదవాడు దొంగతనము చేసినప్పుడు శిక్షించినందున మీ కంటే పూర్వపు జాతులు నాశనమైనవి. దైవ ప్రమాణముగా! (మీరు ఈ ఫాతిమా మఖ్జూమి గురించి మాట్లాడుచున్నారు) ముహమ్మద్ (సల్లం) కూతురు ఫాతిమా దొంగతనము చేసినా నేను ఆమె చేతులు కోసివేయించేవాడిని".

(బుఖారి కితాబుల్ హుదూద్ బాబ్ కరాహియతు........)

అద్భుతం! మహా అద్భుతం!! ఎంతటి గొప్ప, ఉన్నత పదములలో వారు ఇస్లాం న్యాయమును సాటిలేని విధముగా స్థాపించిరి. ఈ గొప్ప స్వర్ణమయ సిద్ధాంతమును దేశములన్నియు అవలంభించినచో ప్రస్తుత వ్యాకులత, కలతతో కూడిన పరిస్థితులు మారవచ్చును.

ప్రపంచ జాతుల మధ్య శాంతి స్థాపనకు ఇస్లాం మరో స్వర్ణమయ సిద్ధాంతమును ఇట్లు ప్రవేశపెట్టెను.

لَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِ أَزْوَاجًا مِّنْهُمْ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ

**(అల్ హిజ్ర్: 89)** అనగా మేము వారిలోని కొన్ని వర్గములకు ప్రసాదించిన తాత్కాలిక సామాగ్రిని ఆశ్చర్యముతో కళ్ళు విప్పి చూడకుము. వాటి కొరకు దుఃఖించకుము. వాస్తవానికి ఏ జాతి కూడ ఇతర జాతుల ధనము, వసతులను నిరాశ, అత్యాశతో చూడకూడదు. ఏ దేశము కూడ సహాయము మాటున ఇతర దేశ వనరులను అన్యాయముగా ఆక్రమించకూడదు. యంత్ర లేదా ఇతర సహాయము పేరున ధనిక దేశముల ప్రకృతి వనరులు, సంపదను ఆక్రమించుటకు పేద దేశములు ప్రయత్నించకూడదు. పేద, నిరక్షరాస్య జాతులు, ప్రభుత్వములు తమ ప్రకృతి వనరులను ఏ విధముగా వనియోగించవలెనో నేర్చుకోవలెను. ప్రగతి చెందుచున్న దేశములకు సదా జాతులు, ప్రభుత్వములు సహాయము, సేవలందించుటకు ప్రయత్నించవలెను. కాని ఈ సేవ, జాతీయ, రాజకీయ లాభములు స్వలాభములు పొందుటకు చేయకూడదు. గత ఏడెనిమిది దశాబ్దముల నుండి నిరుపేద దేశముల సహాయము కొరకు ఐక్య రాజ్య సమితి అనేక కార్యక్రమములు, సంస్థలను నిర్వహించినది. వారు అభివృద్ధి చెందుచున్న దేశములలో ప్రకృతి వనరులను వెతుకుటకు కృషి చేసిరి. ఈ ప్రయత్నములన్ని జరిగినను అభివృద్ధి చెందుచున్న దేశములలో ఏ ఒక్క దేశము కూడ అభివృద్ధి చెందలేదు. అభివృద్ధి చెందుచున్న దేశములలో పెద్ద ఎత్తున జరుగుచున్న అవినీతి కూడ ఇందుకొక కారణమనుటలో అనుమానం లేదు. అభివృద్ధి చెందిన దేశములు తమ స్వార్థము కొరకు ఇటువంటి ప్రభుత్వముల వెంట కొనసాగుచున్నవని తెలుపుటకు మేము చింతించుచున్నాము. వ్యాపార ఒప్పందములు కూడ ఇటులనే జరుగుచున్నవి. ఫలితముగా సమాజములోని బీద, లేమితనము గల వారిలో నిరాశ, నిస్పృహ పెరుగుచున్నది. ఈ నిరాశ, నిస్పృహయే దేశములలో తిరుగుబాటు, పీడనమునకు దారి తీయును. ఇటువంటి వారు తమ నాయకులకు వ్యతిరేకంగానే కాక పశ్చిమ శక్తులకు విరుద్ధముగా కూడ నిలబడిరి. వీరు ఉగ్రవాదమును కోరువారి చేతిలోకి వెళ్ళిపోవుదురు. వీరి నిరాశ నుండి వారు పూర్తిగా లబ్ది పొందిరి. అందుకే నేడు ప్రపంచ శాంతి అదృశ్యమైనది.

( 10 వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz